ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 555

★★★ Telephone : 4343

122392

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చందా రేట్లు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
మూడు మాసాలకు	రు. 5-20	రు. 5-60
ఆరు మాసాలకు	„ 10-40	„ 11-20
సంవత్సరానికి	„ 20-80	„ 22-40

విడి ప్రతి — 40 పైసలు

ఆంధ్రజ్యోతి సచిత్ర వార పత్రిక

పోస్టు బాక్సు నెం. 334, విజయవాడ-2.

సంపుటి 8 :: సంచిక 49 | విజయవాడ, ఆగస్టు 19, 1967 శనివారం | 6 పేజీలు :: 12 పైసలు



ముఖ్యమంత్రుల రెండవసమావేశం హైద్రాబాద్‌లో జరగగలదట

ఢిల్లీనుంచి తిరిగివచ్చినపిదప శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన



నదీజలాల వివాదం సామరస్య పూర్వకంగా పరిష్కారం కాగల సూచనలు కలవని వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 18—

నదీజలాల వివాదం పరిష్కారానికి ఆంధ్ర, మైసూరు, మహారాష్ట్ర ముఖ్యమంత్రుల రెండవ సమావేశం సెప్టెంబరు మాసాంతంలో బహుశా హైదరాబాద్‌లో జరగగలదని, ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు వెల్లడించారు

నదీజలాల వివాదం సామరస్యపూర్వకంగా పరిష్కరింపబడగలదన్న ఆశాభావాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డి వ్యక్తంచేశారు.

నదీజలాల వివాదం గురించి ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సభలో పాల్గొన పిదప ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడు ఢిల్లీనుంచి తిరిగివచ్చారు.

మూడు రాష్ట్రాలకు ఆమోదయోగ్యమైన పరిష్కారం సాధించబడగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

1963 వ సంవత్సరంలో కేటాయించిన జలాలకన్న ఎక్కువగా కృష్ణా జలాలను ఆంధ్రప్రదేశ్ వినియోగించుకోవడం లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి పునరుద్ఘాటించారు. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మధ్యవర్తి ప్రతినిధులు జరుగుతున్న కారణంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు విద్యుత్ కార్యక్రమానికి అంతరాయం కలిగినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

హైదరాబాద్‌లో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో పైనికవందనం స్వీకరిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి

డాక్టర్ జాకిర్ హుసేన్ హైదరాబాద్ ఆగమనం

బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతికి రాష్ట్ర గవర్నరు ప్రభృతుల ఘనస్వాగతం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్ ఆగస్టు 18—

రాష్ట్ర రాజధానిలో మూడు వారాలపాటు గడిపే నిమిత్తం రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుసేన్ నేటి ఉదయం భారత వైమానిక దళానికి చెందిన ప్రత్యేక విమానం "రాజహంస"లో ఇక్కడకు వచ్చారు.

బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతికి ఘనస్వాగతం లభించింది

రాష్ట్రపతి ప్రయాణం చేస్తున్న విమానం నేటి ఉదయం సరిగా 10.55 నిముషాలకు బేగంపేట విమానాశ్రయంలో దిగింది. రాష్ట్ర గవర్నరు, మంత్రులు, నగరమేయరు సైనికదళంలో ఉన్నతాధికారులు, సివిల్ అధికారులు కానక సభ్యులు, పార్లమెంటు సభ్యులు, వేలాది ప్రజలు రాష్ట్రపతి డాక్టర్ జాకిర్‌హుసేన్‌కు ఆహ్వానం పలికారు.

హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ జగన్మోహన్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ శ్రీ బి. వి. మోహన్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, మాజీ గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణారావు వర్గీయులు కూడా హాజరయ్యారు.

నదీజలాల వివాదం పరిష్కారానికి యత్నంగా ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సభకు హాజరయ్యే నిమిత్తం ఢిల్లీ వెళ్లిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కూడా నేడు రాష్ట్రపతి వచ్చిన విమానంలోనే నగరానికి తిరిగి వచ్చారు.

అధికార, అనధికార ప్రముఖులతో శాంతనప్రాయంగా పరిచయం చేయబడిన నిమ్మట రాష్ట్రపతి గవర్నరు వెంటరాగా రాష్ట్రపతి నిలయానికి తరలి వెళ్ళారు. ఢిల్లీ నుండి విచ్చేసిన రాష్ట్రపతి నిలయంలో డాక్టర్ జాకిర్ హుసేన్ మూడు వారాల పాటు వుంటారు

రాష్ట్రపతి డాక్టర్ హుసేన్ విమానం నుంచి కిందకు దిగగానే రాష్ట్ర గవర్నరు శ్రీ ఎస్. చెన్నారెడ్డి మొదలుగా పూలమాల వేసి ఆయనకు స్వాగతం చెప్పారు.

తరువాత వ్యవసాయ మంత్రి శ్రీ వి. తిమ్మారెడ్డి, మేయర్ శ్రీ అక్బర్ అలీఖాన్, శ్రీమతి రాజమ్మ బ్రహ్మానందరెడ్డిలు రాష్ట్రపతికి పూలమాలలు వేసి స్వాగతంచెప్పారు రాష్ట్రపతికి శ్రీమతి పొన్నమ్మ ధాను పిల్లై ఒక పుష్పగుచ్ఛాన్ని సమర్పించిన తరువాత విశాఖ శ్రీ బర్కత్ అలీఖాన్ రాష్ట్రపతితో కరచాలనం గావించారు.

విశాఖలో కరచాలనం గావిస్తూ "అప్



కో తకిఫ్‌హువా (మీకు శ్రమ లేకుండా) అని రాష్ట్రపతి నిశాం నుద్దేశించి గౌరవపూర్వకంగా అన్నారు. "తకిఫ్ కీ క్యాబాత్ హై" (శ్రమ ఏమిటి)అని నిశాం బదులు చెప్పారు.

కొన్ని సెకన్లకాలం గడచిన తరువాత రాష్ట్రపతి అక్కడినుంచి కదిలి వెళ్ళడానికి ఉద్యుక్తులౌతుండగా ఇశాఅల్ హోతో జాన్" (అనుమతి నే పోతాను) అని నిశాం రాష్ట్రపతితో అంగా "షుక్రియా (కృతజ్ఞతలు)" అని రాష్ట్రపతి వ్యక్తి వందనం చేశారు

వల్ రియా కమాండర్ డి ఎస్. ఎస్. మెహతా, బ్రిగేడియర్ కె. ఎ. లెహీ, బ్రిగేడియర్ దౌడ్, ఎయిర్ కమోడోర్ ఎండిల్ చీఫ్ సెక్రటరీ శ్రీ కె. ఎస్. అనంతరామన్, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ శివకుమార్ లాల్, ఏపీ పోలీస్ కమిషనర్ శ్రీ కల్యాణరావు ఎమ్మెల్యులు కూడా రాష్ట్రపతికి పూలమాలలంకృతుని చేశారు.

20 వ తేదీన రాష్ట్రపతికి పౌర సన్మానం

ఆదివారం సాయంత్రం అయిదు గంటలకు నగర పాలక సంస్థవారు రాష్ట్రపతికి సన్మానం జరపనున్నారు

పీకింగ్‌లోని రష్యన్ ఎంబసీపై దాడి

సామగ్రిని ధ్వంసంచేసి, పైళ్ళను తగులబెట్టినట్టు "టాంజుగ్" ప్రకటన

బెల్‌గ్రేడ్ ఆగస్టు 18—

అసంఖ్యాకులైన చైనా ప్రదర్శకులు నిన్న రాత్రి పీకింగ్‌లోని సోవియెట్ దౌత్య కార్యాలయం ఆవరణలో ప్రవేశించి, కాన్సులర్ భవనంలోకి జొరబడి సామగ్రిని ధ్వంసం చేశారని, పైళ్ళను తగులబెట్టారని పీకింగ్‌నుంచి యుగోస్లావియా వార్తా సంస్థ టాంజుగ్ తెలియచేసింది.

ఈ ప్రదర్శకులు ప్రధాన భవనం కిటికీలను కూడా ధ్వంసం చేశారు.

ఆ భవనం చుట్టూ వున్న చైనా పోలీసులుకాని పైకి కదలకార. ఈ దాడిని అరికట్టలేదని ఇది దాదాపు గంటసేపు జరిగినదని సోవియెట్ దౌత్య కార్యాలయాధ్యక్షుడు చెప్పినట్టు ఆ వార్తా సంస్థ పేర్కొంది.

అంతకు ముందు ఒక డిపార్టుమెంటు స్టోర్ ముందు వున్న సోవియెట్ దౌత్యకార్యాలయానికి చెందిన కారుకు ప్రదర్శకులు నిప్పుపెట్టారు.

ఈ సంఘటనపై చైనా అధికారులకు సోవియెట్ దౌత్య కార్యాలయం నిరసన తెలియజేసింది.

బర్మా విదేశాంగ శాఖకు తిరిగి చైనా నిరసన

బర్మా విదేశాంగ శాఖకు చైనా తిరిగి నిరసన తెలియచేసినట్టు నవ చైనా వార్తాసంస్థ తెలియజేసింది.

ఈ నిరసన లేఖను బర్మాలోని చైనా దౌత్య కార్యాలయం వారు ఆగస్టు 14వ తేదీన బర్మా విదేశాంగ శాఖకు అందచేసినట్టు నవ చైనా వార్తాసంస్థ పేర్కొన్నది

దుష్టబుద్ధంగా అరెస్టు చేసిన లేదా నిర్బంధించిన చైనీయులందరినీ వెంటనే విడుదల చేయాలని ఆ నిరసన లేఖలో తిరిగి కోరారు.

జపాన్ ఫొటోగ్రాఫర్‌పై చైనా పలేకరుల దౌర్జన్యం

టోక్యో ఆగస్టు 18— ఆదివారం నాడు జపాన్ ఫొటోగ్రాఫర్‌పై చైనా పలేకరులు దౌర్జన్యం చేసినట్టు వచ్చిన ఆరోపణలను గురించి అధికారులు దర్యాప్తు జరుపుతున్నారు.

పలేకరులకు కర్ర నుంచి పలేకరులు బయటకు వెడుతుండగా ఈ సంఘటన జరిగింది.

నవచైనా వార్తాసంస్థ పలేకరితో సహా ఇద్దరు పలేకరులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరొక పలేకరిని కూడా నిర్బంధించవచ్చు.

చైనా పలేకరులు క్లబ్‌లోకి వెడుతుండగా పోలీసులు అడ్డగించినట్టు జపాన్ వార్తాసంస్థ తెలియజేసింది.

తిరుపతి దుర్ఘటనపై న్యాయవిచారణ

మరి రెండు రోజులలో పూర్తి కాగలదని ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18— తిరుపతి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గత వారం 18 మంది దుర్మరణం చెందినసంఘటనపై జరుగుతున్న న్యాయవిచారణ మరొక రెండు రోజులలో పూర్తికాగలదని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు తెలియజేశారు.

కాంటన్‌లో అంతర్యుద్ధం

500 మందికి పైగా మరణించినట్టు వార్త

హాంకాంగ్ ఆగస్టు 18 — ప్రత్యర్థి ముఠాలమధ్య సంఘర్షణలను అణచివేయడానికి రెండు బెటాలియన్ల సేనలను హుటాహుటిని తరలించినట్టు చైనా మంచి పలుకుబడి చెబుతున్నారు.

కాంటన్ నుంచి వచ్చిన పత్రికా జర్మనీ యూనివర్సిటీ ప్రొఫెసర్ కాను నిన్న రాత్రి తుపాకి కాల్పులు విన్నట్టు రేడియో ఇంటర్వ్యూలో చెప్పారు.

కాంటన్ నగరంలో ఒక బ్రాడికి నిగ్గు ఉన్న ఒకని మృతదేహం వేలాడదీసి కాను చూశానని ఆయన అన్నారు.

రాజకీయ కారణాల దృష్ట్యా వలసవారిని ఇదేవిధంగా ఉరి తీసినట్టు కాను తెలుసుకున్నానని ప్రొఫెసరు హెల్బిగ్ సోవడ్ చెప్పారు.

కాంటన్ పట్టణంలో పోరాటం జరుగుతున్నట్టు వార్తలు అందుకున్నవి కాంటన్‌లో అయిదు వందలమందికి పైగా మరణించి వుంటారని అంతకన్న వేశారు.

పోరాడుతున్న రెండు పైనికదళాల మధ్య సంధానం జరుగుతున్నట్టు కొంతమంది ప్రయాణికులు చెప్పగా, 47వ పైనిక దళం కాంతి భద్రతను పునరుద్ధరించినదని. బస్సుల రాకపోకలు మామూలుగా కొనసాగుతున్నవని మరికొంతమంది చెప్పారు.

షాంఘైలో గందరగోళ పరిస్థితి

షాంఘైలో ఇప్పటికీ గందరగోళ పరిస్థితి వున్నట్టు కొంతమంది చెబుతున్నారు.

ఇటాలియన్ వాణిజ్య ప్రతినిధి మాన్ జెల్లను పీకింగ్ రెడ్‌గార్డు గంటసేపు పీఠిలో నిర్బంధించి ఆ తర్వాత విడుదల చేసినట్టు జపాన్ వార్తా సంస్థ పేర్కొంది

బొంబాయిలోని పరోక్షపోరాడి పరివర ప్రాంతాలలో చెదురుమదురుగా కలవారిని ఏడుగురు మందిని పోలీసులు 17 వ తేదీన అరెస్టుచేసినట్టు బొంబాయి వార్త.

ప్రయివేటు పరిశ్రమలకు సలహాదార్లు

జాతీయ ప్రయోగశాలల డైరెక్టర్ల సేవల వినియోగం

న్యూఢిల్లీ ఆగస్టు 18 — ప్రయివేటు పరిశ్రమలకు సాంకేతిక సలహాదారులుగా వని చేసే ప్రతిభావంతులైన శాస్త్రజ్ఞులకు జాతీయ ప్రయోగశాలలు పరిశోధన సంస్థల డైరెక్టర్లకు ఎక్కువగా అనుమతి ఇచ్చిందని విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ రాజ్యసభలో ఒక ప్రశ్నకు వ్రాతమూలకంగా సమాధానమిస్తూ తెలిపారు.

ప్రభుత్వం ఈ విధానాన్ని మన్నించదలుస్తున్నదా? అన్న ప్రశ్నకు విద్యామంత్రి దీనిని. దీనికిసంబంధించిన ఇతర అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని సూచించారు.

జపాన్‌లో కొత్త కమ్యూనిస్టుపార్టి స్థాపనకు యత్నం

మావో అనుకూలవర్గాల సన్నాహాలు

టోక్యో, ఆగస్టు 18— జపాన్‌లో మావో అనుకూల పార్టీని స్థాపించే నిమిత్తం చైనా రెడ్‌గార్డులు జపాన్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తున్నట్టు నిన్న పత్రికలలో వార్తలు వెలువడినవి.

పీకింగ్‌లోని జపాన్ రెడ్‌గార్డు కోడ్రాలుతో వీరు ఎరిచేస్తున్నట్టు తెలుస్తున్నది. పీకింగ్‌లో జపాన్ రెడ్‌గార్డు కంద మందికి పైగా వున్నారు.

పీకింగ్‌లో విద్యార్థులను జపాన్ రెడ్‌గార్డులకు, జపాన్‌లోని చైనా అనుకూల కమ్యూనిస్టులకు సంబంధాలు వున్నవి జపాన్ కమ్యూనిస్టుపార్టీ నుంచి బహిష్కరించిన వీరు మావోకు అనుకూలంగా కొత్త కమ్యూనిస్టుపార్టీని ఏర్పాటు చేశారు.

పీకింగ్ నుంచి రెండు రోజుల క్రితం బయలుదేరిన జపాన్ కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులను ఇరువురిని జపాన్ రెడ్‌గార్డులు కొట్టినట్టు "ఆసాహిషింబున్" పత్రిక పేర్కొంది. మావో అనుకూల కమ్యూనిస్టులు జపాన్ కమ్యూనిస్టుపార్టీని విభజించినట్టుగా చిత్రించారు.

బెంగాల్‌కు ఆహార ధాన్యాల సప్లయిలు

ఆగస్టు నెలలో హెచ్చించినట్టు రాజ్యసభలో శ్రీ జగ్‌జీవన్‌రామ్ వెల్లడి

న్యూఢిల్లీ ఆగస్టు 18—

పశ్చిమ బెంగాల్, రాజస్థాన్ రాష్ట్రాలకు ఈ నెల ఆహార ధాన్యాల సప్లయిల కోటాను తగ్గించడం జరగలేదని కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న రాజ్యసభలో వెల్లడించారు

రాజస్థాన్, పశ్చిమబెంగాల్‌లకు ఆహార ధాన్యాల సప్లయి కోటాను తగ్గించడం జరిగినదా అని శ్రీ భూపేష్‌గుప్తా ప్రశ్నించగా, శ్రీ జగ్‌జీవన్‌రామ్ పైవిధంగా సమాధానంచెప్పారు

రాజస్థాన్‌కు పంపే గోధుమ కోటాను తగ్గించడం జరగలేదని శ్రీ ఎం. ఏ. మజూర్‌ను ఆహార వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎం. ఎస్. గురుపాద స్వామి తెలియజేశారు.

జూలై నెలలో 36 వేల టన్నులు. ఆగస్టు నెలలో 35వేల టన్నులుగోధుమ రాజస్థాన్‌కు కేటాయించబడినవని. జూలై నెలలో అదనంగా లభించేసిన వేయి టన్నుల గోధుమ బహుమతిగా లభ్యమైనదని. అందువల్ల ఆగస్టు నెలకోటాలో తగ్గింపుచేసే ప్రశ్నే లేదని శ్రీ గురుపాదస్వామి తెలిపారు.

ఈ నెల మొదటి 14 రోజులలో పశ్చిమ బెంగాల్‌కు 41300 టన్నుల గోధుమ, 28300 టన్నుల బొగ్గులు ఎంపబడినట్టు కేంద్ర ఆహార మంత్రిత్వశాఖ నుంచి అందిన సమాచారం బట్టి తెలుస్తున్నది

1967 జూలైలో రోజుకు 3392 వాగన్ల బొగ్గును భారత రైల్వేలు రవాణా చేశాయని న్యూఢిల్లీ వార్త

"చైనా సైనిక శక్తిపై ఇండియా శాంతియుత విధానానిదే విజయం"

టోక్యోలో శ్రీ మురార్జీ స్పష్టీకరణ

టోక్యో, ఆగస్టు 18—

ఇండియా శాంతియుత విదేశాంగ విధానాన్ని అవలంబిస్తున్నదని, ఇది చైనా సైనిక శక్తిపై విజయం సాధించడం తథ్యమని భారత ఉపప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

తన గౌరవార్థం ఆసియన్స్ పార్లమెంటేరియన్స్ యూనియన్ వారు ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ ఇండియాపై చైనా తన సైనిక శక్తిని వినియోగిస్తున్నప్పటికీ, చైనాతో సహా అన్ని దేశాలతోను స్నేహ సంబంధాలను కలిగి వుండాలన్న విధానాన్ని మార్చుకొనబోమని శ్రీ దేశాయ్ చెప్పారు.

ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రేమించిన ఇండియాలో కమ్యూనిజాన్ని ప్రవేశపెట్టడం మని అభిప్రాయ పడినందువల్లనే చైనా బలప్రయోగానికి దిగినదని శ్రీ దేశాయ్ అభిప్రాయపడ్డారు.

తమ దేశాన్ని కాపాడుకొనడానికి భారత ప్రజలు దృఢ సంకల్పంతో వున్నారని శ్రీ దేశాయ్ అన్నారు.

ఈ విధానంతో చైనా సైనిక శక్తిపై ఇండియా విజయం సాధించగలదని శ్రీ దేశాయ్ చెప్పారు

వర్షాలు బాగా పడుతున్నవని, దీనివల్ల ఆహార పరిస్థితి బాగా మెరుగుపడగలదని శ్రీ దేశాయ్ చెప్పారు. యితే దుర్భిక్షం తొలగిపోలేదు ఇప్పుడే చెప్పలేమని ఆయన చెప్పారు.

ఇండియాలో దుర్భిక్ష ప్రాంతాలకు అమెరికా ఆహార ధాన్యాల రవాణాలో జాప్యంవల్ల గత సంవత్సరం ఇండియాలో కొన్ని అపోహలు వచ్చినవని ఆయన అన్నారు. అయితే ఆ అపోహలవల్ల రెండు దేశాలమధ్య సంబంధాలు దెబ్బతినలేదని శ్రీ దేశాయ్ వివరించారు.

లోగడ కూడా కొన్ని సందర్భాలలో అపోహలు వచ్చినవి అయితే అవి తొలగిపోయినవని, అట్టి అపోహలు భవిష్యత్తులో కూడా రావచ్చునని శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

ఇండియాలో ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వెలిబుచ్చుకొనవచ్చునని శ్రీ దేశాయ్ అన్నారు.

ఆసియా భవిష్యత్తును తీర్చి దిద్దడంలో ఇండియా, జపాన్‌లు ప్రముఖ పాత్ర నిర్వహించవలసి వుంటుందని ఉప ప్రధాని అన్నారు

ఇండియా, జపాన్‌లు కలిసి కృషిచేస్తే ఆగ్నేయాసియాలో సుస్థిర శాంతిని సాధించవచ్చునని ఆయన అభిప్రాయపడినారు.

అభివృద్ధిన ఫలితాలు ఇండియాలో త్వరగా వెలువడకపోవడానికి కారణం అభివృద్ధిచెందే అవకాశం వుంటుందని తాము అభిప్రాయపడడంలేదని శ్రీ దేశాయ్ అన్నారు.

ప్రభుత్వ, ప్రయివేటురంగాలు రెండూ అత్యంత ప్రధానమైనవని శ్రీ దేశాయ్ ఉద్ఘాటించారు.

గుత్త వ్యాపారాలపై అజమాయిషీకి కమిషన్

రాజ్యసభలో బిల్లు ప్రతిపాదన

న్యూఢిల్లీ ఆగస్టు 18—

పరిశ్రమలలో గుత్తాధిపత్యం, పరిమిత వాణిజ్య విధానాల అదుపుకు కమిషన్‌ను ఏర్పాటు చేయడానికి నేడు రాజ్యసభలో బిల్లు ప్రతిపాదింప బడింది.

పరిశ్రమలు కంపెనీ వ్యవహారాల మంత్రి శ్రీ పక్రుద్దీన్ అలీ అహ్మద్ ఈ బిల్లును ప్రతిపాదించారు.

సామాన్య వస్తువుల ప్రయోజనాలకు హాని కల్గించే విధంగా ఆర్థిక అధికారం కొందరి చేతులలో కేంద్రీకృతం కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థను విస్తృతం చేయడం ఈ బిల్లులక్ష్యం వల్ల ప్రయోజనాలకు భంగంలేని విధంగా గుత్తాధిపత్యాన్ని పరిమిత వ్యాపార విధానాలను అదుపు చేయడం లేక నిరోధించడానికి ఈ బిల్లు ప్రభుత్వానికి అధికారాన్ని ఇస్తుంది.

ఈ బిల్లులో గుత్తాధిపత్యాన్ని అదుపు చేయడానికి సమగ్రమైన నిబంధనలు వున్నాయి ఒకే వ్యక్తులు లేక సంస్థలు వున్న వ్యాపార సంస్థలు పరస్పర సంబంధంతల సంస్థల విషయాలలోను అజమాయిషీకి ఈ బిల్లులో అవకాశాలు వున్నాయి పరిమిత వ్యాపార సంస్థలు ఇరువురి కొట్లు లేక అంతకు మించి ఆస్తిని కలిగి వుండేయెడల ఈ బిల్లు వర్తించి వస్తాయి.

నవంబర్ 20 న ప్రారంభమయ్యే రాజ్యసభ శాఖాలాలు సమావేశంలో ఈ బిల్లు చర్చకు వస్తుంది.

పీకింగ్‌లో మావో అనుయాయుల మధ్య సంఘర్షణలు

200 మందికిపైగా గాయాలు

టోక్యో ఆగస్టు 18— విప్లవ కమిటీ సభ్యులు, పీకింగ్‌లోని సోవియెట్ మార్కెటింగ్ బ్రాంచి వర్క్స్ మేనేజర్ అలెక్ కమిటీకి మధ్య జరిగిన సంఘర్షణలు జరిగి, చైనీస్ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ ఎత్తిక "పీకింగ్ రెవియో" మొన్న తెలియచేసింది. ఈ రెండు వర్గాలు మావోకు చెందినవే.

ఈ సంఘర్షణలో కొన్ని వేలమంది పాల్గొన్నారని. రెండు వందలమందికి పైగా గాయపడినారని జపాన్ వార్తా సంస్థ టోక్యో విలేకరి తెలియచేశారు

కొట్లాటలను నివారించడానికి ఏర్పాటైన ప్రజా భద్రతాదళం ఉద్యోగులు పదివేలమంది పీకింగ్‌లో సమావేశమైన రోజునే ఈ సంఘర్షణ జరిగింది.

1967 ఆగస్టు 19 శనివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
శ్రావణ శుద్ధ చతుర్దశి
చతుర్దశి: ఉ॥ 7.17 శ్రవణం: సా॥ 3.39
వర్జ్యం: రా॥ 8.40 నుంచి 8.31 వరకు

• • •

1967 ఆగస్టు 20 ఆదివారం
శ్రీ ప్లవంగనామ సంవత్సర
శ్రావణ శుద్ధ పూర్ణిమ
పూర్ణిమ: ఉ॥ 7.37 ధనిష్ఠ: సా॥ 3.37
వర్జ్యం: రా॥ 11.18 నుంచి 1.00 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ఢిల్లీ సమావేశం

నదీజలాల వివాదంపై ఢిల్లీలో జరిగిన సమావేశం సద్యః ఫలితా లివ్వకపోయినప్పటికి, నిరాశపడనక్కరలేదేమో. ఏడెనిమిదేళ్లుగా నలుగుతున్న ఈ వ్యవహారం ఒక్క సమావేశంతో పరిష్కారం కావడం కష్టం కాదా?

ప్రధాని అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు ముఖ్యమంత్రులు సమావేశమై చర్చలు జరిపారు. నిజానికి, వాటిని చర్చలుగా ఎందనక్కరలేదేమో. ఎవరి వాదాలను వారు తిరిగి వివరించడం మాత్రమే జరిగినట్టు తెలుస్తున్నది. మూడు రాష్ట్రాల వాదాలు పరస్పర విరుద్ధమైనవే కనుక అంగీకారం సహజంగానే కుదరలేదు. చర్చలు ఆ విధంగా జూస్తే విఫలమైనట్టే.

అయితే, ఒక నిర్ణయం జరిగింది. వచ్చే నెలలో ముఖ్యమంత్రులు ముగ్గురూ తిరిగి సమావేశం కానున్నారు. తిరిగి ఈ వివాదంపై చర్చలు జరుపనున్నారు. అంటే ఇంకా చర్చలకు. చర్చలద్వారా పరిష్కారానికి అవకాశం కలదని ముగురూ అంగీకరించారన్నమాట ఈ మేరకు ఢిల్లీ సమావేశం విఫలం కాలేదనే భావించవచ్చు.

కాని, మరొకసారి సమావేశమై చర్చలు జరిపినప్పటికి, వివాదం పరిష్కారం కాగలదా అనే అనుమానం మిగిలిపోతున్నది ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో వ్యవహరించాలని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ముగురు ముఖ్యమంత్రులకు విజ్ఞప్తి చేశారు. ఇది ఎంతైనా సమర్థించదగు విషయం. అయితే దురదృష్టవశాత్తు మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాల ధోరణి ఇచ్చిపుచ్చుకొనడానికి పూర్తిగా విరుద్ధంగా వుంది. ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంతవరకు ఇవ్వడమేతప్ప, పుచ్చుకొనడం లేదు. మైసూరు, మహారాష్ట్రాలు పుచ్చుకొనడమేతప్ప ఇవ్వడం లేదు.

లేకపోతే, అసలు నదీజలాలపై వివాదమే ఉత్పన్నమయ్యేదికాదు. 1951 నాటి ఒప్పందాన్ని మైసూరు, మహారాష్ట్రులు త్రోసిపుచ్చాయి. కేంద్ర ప్రభుత్వం 1963 లో చేసిన నీటి పంపకం కూడా చెల్లదని అవి పేచీ పెడుతున్నాయి. నిజానికి ఈ పంపిణీప్రకారం ఆంధ్ర వాటా 1951 నాటికంటె బాగా తగ్గింది. మైసూరు, మహారాష్ట్రులకు వాటా హెచ్చింది. అయినప్పటికి వాటికి సంతృప్తి కలగలేదు. మొన్నటి సమావేశంలో వాటి ముఖ్యమంత్రులు వెలిబుచ్చిన అభిప్రాయాల ప్రకారం ఆ రెండు రాష్ట్రాలు తమకు ఇప్పటికంటె రెట్టింపు వాటా కోరుతున్నాయి. ఈ లెక్కన మూడు రాష్ట్రాలు కోరుతున్న వాటాల మొత్తం రెండునదులలో లభ్యమయే నీటికి మూడు రెట్లున్నదట. వివాదం ఇంత హాస్యాస్పదంగా తయారైంది.

అందువల, ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం త్వరలో ఏదో విధంగా సర్దుబాటు జరిగే విధంగా చూడడం అవసరం. ముఖ్యంగా ఇప్పుడు పొరుగు రాష్ట్రాలు లేవదీసిన అత్యంతరం నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై క్రెస్ట్ గేట్ల నిర్మాణం గురించినది. ఆ గేట్లు ప్రాజెక్టు రెండవ దశకు చెందినవని, కనుక వాటిని ఇప్పుడు అమర్చే హక్కు ఆంధ్రప్రదేశ్‌కు లేదని మహారాష్ట్ర మైసూరుల వాదం. 1963 నాటి కేంద్ర ప్రభుత్వపు తీర్పులో కేటాయింపబడినదానికంటె ఒక్కచుక్క నీటినైనా తాను అదనంగా విల్వచేయబోవడం లేదని, క్రెస్టు గేట్ల నిర్మాణం రెండవ దశకు చెందినది కాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్న వాదాన్ని అవి అంగీకరించడం లేదు. వాటి అభ్యంతరాన్ని మన్నిస్తే నాగార్జునసాగర్ వంటి బ్రహ్మాండమైన ప్రాజెక్టును కట్టుకున్న ప్రయోజనం ఆంధ్రప్రదేశ్‌కే కాదు. దేశానికే దక్కకుండా పోతుంది. కనుక, జాతీయ దృక్పథంతో సయితం ఈ వివాదాన్ని పరిశీలించి సరియైన నిర్ణయానికి రావలసి వుంది. ఆ విధంగా తగు నిర్ణయం జరిగేట్టు చూడడం, దానికి మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించడం కేంద్ర ప్రభుత్వం బాధ్యత; ముఖ్యంగా దీనిపై మధ్యవర్తిత్వం వహించడానికి విశ్చయించిన ప్రధాని ఇందిరా గాంధి బాధ్యత.

బోధన భాష సమస్య

స్వాతంత్ర్య దినోత్సవంనాడు కేంద్ర ప్రభుత్వం దేశానికొక కానుక ఇవ్వదలచిందట. ఆ నాడు ప్రాంతీయ భాషలలో ఉన్నత విద్యాబోధన విషయమై ప్రభుత్వం తన నిర్ణయాన్ని ప్రకటించవలసి వుంది. అది ఇవ్వదలచిన కానుక అదే. అదృష్టవశాత్తు దేశానికి ఆ కానుక తప్పిపోయింది.

మొన్న కేంద్ర మంత్రివర్గం తిరిగి సమావేశమై ఈ సమస్యను నిరవధికంగా వాయిదా వేసింది. అయిదేళ్ళలో ఉన్నత విద్యాబోధన ప్రాంతీయ భాషలలో జరిగాలన్న నిర్ణయంపై దేశంలో వెలువడిన వ్యతిరేకతను గమనించడం వల్లనే ఇలా వాయిదా వేసినట్టు భావించాలి.

ఇంతేకాదు; మొన్న కొందరు పార్లమెంటు సభ్యులు తనను కలుసుకొన్నప్పుడు బోధనా భాషలో మార్పుకు గడువు నిర్ణయించడం పట్ల తన వైముఖ్యాన్ని ప్రధాని తెలియజేశారట. ఆమె ఈ విధంగా అభిప్రాయ పడడం హర్షించదగిందే. ఇదేఅభిప్రాయం కేంద్ర ప్రభుత్వ నిర్ణయంలో కూడా ప్రతిబింబించగలదనే ఆశించాలి.

ఉన్నతవిద్యను ప్రాంతీయ భాషలలో బోధించడం వెకండరీస్థాయిలో బోధించడమంత సులభంకాదు. ఉన్నత విద్యలోకూడా ముఖ్యంగా సాంకేతిక, వైజ్ఞానిక శాస్త్రాల విషయంలో చాలాచిక్కులు వస్తాయి. ఈ చిక్కులను అధిగమించడానికి అయిదేళ్ల వ్యవధి చాలదు; పదేళ్ళ వ్యవధి కూడా తక్కువే. అది క్రమపరిణామబద్ధంగా, ప్రాంతీయ భాషల అభివృద్ధి వేగాన్ని బట్టి జరగాలి.

అప్పటికీ అనుసంధానభాష సమస్య మిగిలిపోతుంది. ఏ రాష్ట్రానికి ఆరాష్ట్రం తన స్వభాషలో విద్యాబోధన జరిపడంవల్ల ఒక ప్రాంతానికి, మరొక ప్రాంతానికి సంబంధం తెగిపోతుంది. ఏరాష్ట్రం వారు ఆరాష్ట్రంలోనే వుండిపోవలసి వస్తుంది. ఈ సమస్యను అనుసంధాన భాషలేకుండా పరిష్కరించడం కష్టం. ఇంగ్లీషుస్థానంలో మరొక అనుసంధాన భాష- హిందీ - అభివృద్ధి అయ్యే వరకు, దాన్ని నాన్ హిందీ ప్రాంతాలవారు స్వేచ్ఛగా అంగీకరించేవరకు ఈసమస్య పరిష్కారంకాదు. దేశంలో ఇప్పటికే కావలసినన్ని సమస్యలున్నాయి; భాషా సమస్యకంటె ముఖ్యమైనవే వున్నాయి. వాటిపై మంచి దృష్టి మళ్ళించడానికి, దేశాన్ని మరింత చీకాకు పరచడానికి తప్ప ఈ సమస్యను ఇప్పుడు రేకెత్తించడంలో అర్థం లేదు కనుక, ప్రస్తుతానికి దాన్ని వాయిదా వేసి, ప్రాంతీయ భాషలను అభివృద్ధి చేయడం పట్ల, వాటిలో ఉన్నత విద్యకు అవసరమైన పారిభాషికాన్ని పెంపొందించుకొనడం పట్ల ఈ లోగా శ్రద్ధను కేంద్రీకరించడం మంచిది.

ప్రేమ కోసం

ప్రేమికుల చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోదగిన ఒకవ్యక్తి మొన్న మరణించాడట. అతడు దక్షిణాఫ్రికాకు చెందిన కర్నల్ గ్రోగన్.

దశ్యయేళ్ళ క్రిందట అతడు ప్రియురాలి కోసం కేప్‌టౌన్ నుంచి కయిరోకు, ఆరువేల మైళ్లు. ఎన్నో ప్రమాదాలను ఎదుర్కొంటూ కాలినడకన ప్రయాణం చేశాడట.

భార్య కోసం శ్రీరాముడు కూడా దుర్గమారణ్యాలలో నడిచాడు గాని, ఇంతదూరం నడిచి వుండడు నడకకు సంబంధించినంత వరకు కేప్‌టౌన్ కర్నల్‌దే ప్రథమ తాంబూలం.

తులసీదాసో, సూరదాసో, మాకు జ్ఞాపకం లేదుగాని, ప్రియురాలిని కలుసుకొనడానికి విషసర్పాన్ని త్రాడని భ్రమించి పట్టుకుని మేడపైకి ఎగబ్రాకాడట అయినా, అతడు కూడా కర్నల్ గ్రోగన్‌వలె తెలిసి తెలిసి అపాయాన్ని ఆహ్వానిస్తూ పోలేదు.

లైలా - మజ్నూ, రోమియో - జూలియట్ లవంటి వారిని అమర ప్రేమికులుగా భావించి వారి గాథలను కవులు కీర్తించారు పాపం. ఈ కేప్‌టౌన్ కర్నల్ ప్రేమసాహస గాథ అతని మరణవార్తతోగాని బయటికి ఎందుకు రాలేదో? ఎప్పుడూ కొత్తకథల కోసం అన్వేషించే హాలీవుడ్ నిర్మాతలైనా అతని గాథను ఈ పాటికి సినిమాతీసి వుండవలసిందే మరి!

వరదల బెడద నివారణ — కేంద్రప్రభుత్వం కర్తవ్యం

వరదల వల్ల సాలీనా భారతదేశానికి రూ 100 కోట్లు నష్టం వుంటుందని అంచనా వేశారు. ఈ వరదల నష్ట నివారణ పథకాలకు రూ 1000 కోట్ల పథకం అవసరం. ఆహారం పంటలకు నష్టం వాటిల్లుతున్నది. అంటే రైతుల జీవనోపాధి సమస్య; ప్రజాపీడకం ఆహార సమస్య భయంకర రూపాలను ధరిస్తున్నాయి. ఏడుపేదల ఆకలిరోదనకు తోడుగా వారి పూరిగుడిసెలు వరదల పొంగులో కృంగుతున్నాయి. వరదల సమస్య లేకుండా ఏ రాష్ట్రప్రభుత్వం వుంది? నదీజలాలు ఎలా సర్వజీవ్యర్థాలకు కారణభూతమో మానవ సర్వనాశనానికి కూడా అంతగానే కారకం అవుతున్నాయి. బ్రహ్మపుత్ర, గంగ, వైతరణి, మహానది, గోదావరి, కృష్ణ, ప్రతి సంవత్సరం పొగుతూమిని, గుడిసెలను, మనుష్యులను పెలించి, అహుతి చేస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వ బడ్జెట్లను తారుమారు చేస్తున్నాయి.

వరద నివారణ పథకం విషయంలో ప్లానింగ్ కమిషన్‌గాని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాని బాధ్యతగల కార్యక్రమాన్ని తీసుకోకపోవడం విషాదకరమైన విషయం. 1964 మార్చితో అంతమైన ఎదిసంవత్సరాలనాటికి ఈ సమస్యపై ప్రభుత్వం రు. 100 కోట్లు ఖర్చుపెట్టింది. అయితే, ఆ ఖర్చు కూడా జాతీయ పథక దానంమీద కాదు. వరద నివారణ పథకం జాతీయ దృక్పథంతో నిర్వహింపబడవలసినట్టిదిగా గుర్తింపవలసివుంది. చైనాలో హోయాంగుహో నదిని విషాదకరమైనదిగా వర్ణించేవారు. కాని ఆ నది వరద నివారణ పథకం ద్వారా చైనా దేశానికి కల్పతరువుగా తయారైనది. కాబట్టి, నిపుణుల సాయంతో జాతీయస్థాయిలో ప్రతిరాష్ట్రానికి సంబంధించి వరదనివారణ పథకాలు తయారవ్వాలి. నిపుణులతో కూడిన జాతీయ బోర్డు ఏర్పాటుకావాలి. పరిశోధనలు చేసే విశ్వవిద్యాలయం ఏర్పాటు కావాలి. కేంద్ర ప్రభుత్వం వరదల నివారణకు ప్రత్యేకంగా ఒక శాఖను ఏర్పాటు చేయాలి.

అప్పుడు దేశం పురోగమిస్తుంది. ఇబ్బందితో వున్న వ్యక్తి ఎలా ఎందుకూ పనికిరాడో వరదలతో కూడిన దేశంకూడా ముందడుగు వేయలేదు.

ప్రమాదకరమైన తుపాను వాతావరణం సముద్ర తరంగాలను ఉప్పొంగింపచేస్తుంది. సముద్ర ప్రాంతంలో సముద్ర మట్టానికి సరాసరి సమానంగా వున్న భూముండలంలోకి సముద్రం చొచ్చుకు వచ్చేస్తుంది. ఆ కారణంగా అన్నిటికి సర్వనాశనం కలుగుతోంది. అన్నింటిలోకు బంగాళాఖాత సముద్రం ఈ తుపాను వాతావరణ దుష్ఫలితాలకు తరచుగా గురువుతోంది. కొన్ని తుపానులు బంగాళాఖాత తీర ప్రాంతాలను తేరుకోలేని నష్టాలకు గురి చేశాయి. 1823 1881,1882 సంవత్సరాలలో ఒరిస్సాలోని సముద్ర తీరం చెప్పనలవిగాని నష్టాలకు లోనయింది. 1823 మే 27వ వచ్చిన తుపాను మహాపది గలది. అంత ప్రమాదమైన తుపాను దరిద్రలో మరి రాలేదంటే అతిశయోక్తి కాదు. సముద్ర కెరటాలు సముద్ర తీరాన్ని దాటి అతుమైళ్ళు ప్రయాణం చేసి సర్వ జీవరాసులను నాగరికతా రూపాలను పెకలించి వేశాయి. 1881లో కూడా ప్రమాదకరమైన తుపాను తూర్పు తీరాన్ని తీవ్రత్వం చేసింది. ఆ సంవత్సరమే అక్టోబర్ 31వ తేదీన ఏడు నుంచి 15 అడుగుల ఎత్తుగా సముద్ర కెరటాలు విశృంఖలకారాన్ని ధరించి జీవితాన్ని, జీవులను తుడిచి సముద్ర తీరానికి తొమ్మిది మైళ్ళ దూరంలోవున్న ట్రంక్ రోడ్డును నామరూపాలుకూడ లేకుండచేశాయి. అందువల్ల 22 వేల మంది ప్రజలు, 50 వేల పశువులు సముద్రగర్భంలో కలిసిపోవడం జరిగింది.

ప్రపంచంలో వాతావరణ కేంద్రాలు ఎనిమిది వేలు వున్నాయి. ప్రపంచ వాతావరణ సంస్థ 1951 లో అవతరించింది. ఆ సంస్థలో 1962-1965 వరకు హిందూమహా సముద్ర పరిశోధనలను జరిపింది. అంతేకాకుండా 1964-65 లో అంతర్జాతీయ సిద్ధాంత సూత్రాలపై పరిశోధనలు చేసింది. పూనాలో ట్రాపికల్ వాతావరణ ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పింది. వాతావరణం, లౌతిక పరిస్థితులపై ఈ ఇన్‌స్టిట్యూట్ పరిశోధనలు చేస్తుంది. అంతే కాకుండా భూమధ్య రేఖా ప్రాంతాలను గురించి విశాల ప్రాతిపదికపై పథకాలను పేకరిస్తుంది. అంధ్ర, అగ్రా, బెనారస్, బరోడా విశ్వవిద్యాలయాలు పట్టభద్ర ఎరీకిలో ఈ పట్టభద్రమ ప్రవేశ పెట్టాయి.

వరద నివారణనుంచి రక్షణలేని నాగరికతా ఫలితాలు వరదల పాలవుతున్నాయి. మన దేశాన్ని వరదలకు దూరం చేయనంత వరకు ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజాశేయోభిలాషి ప్రభుత్వం అనిపించుకోదు.

—డి. భువనమోహన్

ఉపగ్రహాలద్వారా వార్త ప్రసారం — ఇండియా సాధించిన విజయాలు

అంతరిక్షంలో ఉపగ్రహంద్వారా కమ్యూనికేషన్ సౌకర్యాలు కల్పించే కార్యక్రమంమరొక రెండుసంవత్సరాలలో పూర్తిఅవుతుంది. 1968 ద్వితీయార్థంలో హిందూమహాసముద్రంపై ఎత్తున ఒక ఉపగ్రహం ఏర్పాటుచేస్తారు తద్వారా భారతదేశానికి ఇతర అనేకదేశాలకు మధ్యవ్యాపారపరిశ్రమ కమ్యూనికేషన్ సౌకర్యాలు కల్పించడానికి విలవుతుంది. ఇటువంటి ఉపగ్రహాలు నెలకొల్పడానికి అంతర్జాతీయ టెలికమ్యూనికేషన్ల సంస్థ ఒకటి ఏర్పాటు అయింది. ఈ సంస్థ ఇంతవరకు రెండు ఉపగ్రహాలు నెలకొల్పింది. 1968లో ఏర్పాటు పూర్తి కానున్న ఉపగ్రహం వీటిలో మూడవది. భారతదేశానికి ఈ సంస్థలో సభ్యత్వం ఉన్నది ఈ విధంగా అంతరిక్షంలో ఉపగ్రహాలద్వారా వివిధ దేశాల మధ్య కమ్యూనికేషన్ సౌకర్యాలు కల్పించడానికి 200 నుంచి 300 మిలియన్ల డాలర్ల వరకు ఖర్చుకాగలదని అంచనా. అందులో 0.5 శాతం అంటే దాదాపు రూ 75 లక్షలు భారతదేశం భరించవలసి ఉంటుంది.

అంతరిక్షంలో ఏర్పాటు అయ్యే ఉపగ్రహం ద్వారా వార్తలు ప్రసారం చేయడానికిగాను పూనా సమీపంలో అర్వీలో కమ్యూనికేషన్ కేంద్రం ఒకటి రూ నాలుగు కోట్ల ఖర్చుతో నిర్మిస్తారు ఇందులో దాదాపు రూ. మూడు కోట్లు విలువమేరకు విదేశీ మారక ద్రవ్యం వ్యయమవుతుంది. ఈ కేంద్రం నిమిత్తం సుమారు 230 ఎకరాల విస్తీర్ణంగల భూమిని సేకరించడంవలన, నిర్వాణాలకు సంబంధించిన ప్రాథమిక అంచనాలను మంజూరు చెయ్యడం జరిగింది. ప్రస్తుతపు కార్యక్రమాన్నిబట్టి ఈ కేంద్రం నిర్మాణం 1968 సంవత్సరాంతంలో పూర్తి అవుతుంది.

ఈ కొత్త ఏర్పాటు మూలంగా భారతదేశానికి, ప్రపంచంలో వివిధ దేశాలకు మధ్య కమ్యూనికేషన్ సౌకర్యాలు చాలా మెరుగు అవుతాయి. భారత దేశానికి, వివిధ దేశాలకు మధ్య ప్రస్తుతం రేడియో టెలిఫోను, రేడియో టెలిగ్రామ్, టెలిప్రింటర్ సౌకర్యాలు, రేడియో ఫోటోవంటి సౌకర్యాలు కల్పించబడ్డాయి. అయితే ఏటి వలి పాలువం వరిమితమైంది వాతావరణంలో వచ్చేమార్పుల మూలంగా కొన్ని సందర్భాలలో ఇవి వక్రమంగా పనిచేయవు అంతరిక్షంలో ఉపగ్రహక ఏర్పాటుపూర్తి అయితే ఇబ్బందులు తొలగిపోతాయి. ఈ సౌకర్యాలు మెరుగుకావడమేకాక ఇతోధికం అవుతాయి.

హిందూ మహా సముద్రంపై ఎత్తున వెలకొల్పబడే ఉపగ్రహం ద్వారా భారతదేశానికి బ్రిటన్, జర్మనీ నైజీరియా, తూర్పు ఆఫ్రికా, లెబనాన్, హాంగ్‌కాంగ్ థాయిలెండ్, వియత్నాం, ఇండొనీషియా, జపాన్, మలేషియా, ఫిలిప్పీన్ దీవులు, ఆస్ట్రేలియాలతో సహా మొత్తం ఇరవై దేశాలకు మధ్య కమ్యూనికేషన్ సౌకర్యాలు కల్పిస్తారు. అయితే, వీటిలోకొన్ని దేశాలలో ఇందువిమిత్తం పరికరాన్ని ఉపగ్రహం ఏర్పాటు కావచ్చు. వీటి ద్వారా వార్తలనూ మరొవంక టెలివిజన్ కార్యక్రమాలనూ రిలే చేయవచ్చు.

విదేశాలలోనే కాక దేశంలోనే వివిధ ప్రాంతాలమధ్య కమ్యూనికేషన్ సౌకర్యాల నిమిత్తం అంతరిక్షంలో ఇటువంటి ఉపగ్రహాలు ఏర్పాటు చేసుకొనవచ్చు. విశాలమైన దేశాలలో ఇటువంటి ఏర్పాటు అవసరం. రష్యాలో ఇప్పటికే ఇటువంటి సౌకర్యాలు కల్పించారు. అమెరికాలో 1970 ప్రాంతాలలో ఇటువంటి ఏర్పాట్లు పూర్తి కాగలవని ఆశిస్తున్నారు.

అంతరిక్షంలో ఇటువంటి ఉపగ్రహాల ఏర్పాటు చెయ్యడం వల్లనే టోక్యోలో జరిగిన ఒలింపిక్ క్రీడోత్సవాలను వచ్చిన దేశాలలోని ప్రజలు, అమెరికా అధ్యక్షులు కెనెడీ అంత్య క్రియల కాలూకు దృశ్యాలు జపాన్, బరోపా దేశాలలోని ప్రజలు టెలివిజన్ కార్యక్రమాలలో తిలకించడానికి అవకాశం కలిగింది.

హిందూమహాసముద్రం పై ఎత్తున ఉపగ్రహాల ఏర్పాటు పూర్తి అయితే భారతదేశం నుంచి వివిధ దేశాలకు టెలివిజన్ కార్యక్రమాలతో ప్రసారం చెయ్యడానికి వీలు కలుగుతుంది.

శ్రీ ఐ.కె. గుజ్రాల్
కమ్యూనికేషన్లు, పార్లమెంటరీ వ్యవహారాలశాఖ సహాయ మంత్రి

ఇందిరా గాంధి కొడైకెనాల్ యాత్ర

మద్రాసు, ఆగస్టు 18—ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నెలాఖరులో ఒక వారం రోజులపాటు కొడైకెనాల్‌లో గడుపుతారని తెలుస్తున్నది.

23 వ తేదీన ప్రధాని ఒక ప్రత్యేక విమానంలో మద్రాసు వచ్చి అక్కడినుంచి తిరుపతి వెడతారు. ఆదేరోజు సాయంత్రం తిరుపతి నుంచి మద్రాసు వచ్చి మహాబలిపురం సందర్శిస్తారు. మరుసటి రోజు ఉదయం మదురై మీదుగా కొడైకెనాల్ వెడతారని తెలుస్తున్నది.

కొడైకెనాల్‌నుంచి 31 వ తేదీన అమె తిరిగి ఢిల్లీ చేరుకుంటారు.

అణ్వస్త్రేతర రాజ్యాల మహాసభ

న్యూయార్కు, ఆగస్టు 18—వచ్చే ఏడాది జరగనున్న అణ్వస్త్రేతర, రాజ్యాల ప్రపంచ మహాసభలో చైనా కూడా పాల్గొనడానికి వీలుగా న్యూయార్కులో ఐదుగురు జపానీ వాలు జరగాలని, సమితి సంఘం విన్నవిస్తారని చేసింది.

ఈ మహాసభ జపానీ జరగడానికి 278 వేల డాలర్లు ఖర్చు కాగలదని అంచనా. ఇది న్యూయార్కులో జరిగిన దానికంటె రెండింతలని ఉపాంటి అంతనా వేశాడు.

మార్చి 12 వ తేదీన ఈ మహాసభ ప్రారంభం కావాలని 11 రాజ్యాల ఉపసంఘం తాత్కాలికంగా నిర్ణయించింది.

ఈ మహాసభలో ప్రధానంగా అణ్వాయుధ వ్యాప్తిని అణ్వస్త్రేతర రాజ్యాలు ఎలానిరోధించగలవు? అన్న సమస్యను గురించి ప్రధానంగా చర్చిస్తారు.

నైజీరియా ఫెడరల్ ప్రభుత్వంచే విరివిగా ఆయుధాల దిగుమతి

లేగాస్, ఆగస్టు 18—

బియాఫ్రాపై పోరాటం జరుపుతున్న పోరాటంలో నైజీరియా ఫెడరల్ ప్రభుత్వానికి సహాయంగా విమానాలు, ఆయుధాలు, ఆయుధ సామగ్రి విరివిగా దిగుమతి అవుతున్నది.

3040 టన్నుల పోలిష్‌నౌక తూర్పు యూరోపియన్ దేశాలనుంచి సైనిక సామగ్రిని దిగుమతి చేసినట్టు తెలియవచ్చింది. ఈ పరకులో చెకోస్లావాకియానుంచి ఆయుధ సామగ్రి కూడా వచ్చినట్టు తెలుస్తున్నది.

బెల్జియన్ నౌకలో 40 రైఫిల్స్ తీసుకొని ఒక విమానం వచ్చింది. ఉత్తరనైజీరియాలోని కానో విమానాశ్రయానికి ఫ్రాన్సు నుంచి ఒక విమానంలో పెద్ద ఎత్తున సామగ్రి వచ్చినట్టు అభిజ్ఞవర్గాలవారు తెలిపారు.

ప్రాగ్ ప్రభుత్వంనుంచి కొనుగోలు చేసిన రెండు ఇంజిన్ల ఎల్-29 విమానాలు రెండు 14 వారంలో ఇక్కడకు వచ్చినవి. మరి నాలుగు విమానాలు త్వరలో రాగలవని అనధికార వార్తాంతవల్ల తెలియవచ్చింది.

నూడాన్‌నుంచి బ్రిటన్‌లో తయారైన రెండు విమానాలు వస్తున్నవి.

బియాఫ్రాకూడా స్పానిష్ దీవిమీదుగా తేలికపాటు ఆయుధాలు, ఆయుధ సామగ్రి అందుతున్నట్టు తెలుస్తున్నది.

ఫెడరల్ సేనలపై బయాఫ్రాదళాలదాడి

ఎనుగు, ఆగస్టు 18— పశ్చిమ నైజీరియాకు చెందిన ఆఫోను గ్రామంలో దాదాపు ఒక పటాలం నైజీరియా ఫెడరల్ సైనిక లను ఉదయం సేనలు తుడిచిపెట్టినట్టు ఎనుగు రేడియో విన్న ప్రకటించింది.

ఈ సందర్భంలో ఆయుధాలు, ఆయుధ సామగ్రి, సైనిక శకటాలను కూడా స్వాధీనం చేసుకున్నట్టు ఆ రేడియో వివరించింది.

బియాఫ్రా రాజధాని అయిన ఎనుగులో పరిస్థితి నేడు ప్రశాంతంగా వున్నది.

నైజీరియా అంతర్యుద్ధం

మధ్య పశ్చిమ రాష్ట్రం ఎవరి ఆధీనంలోవున్నది తెలియని స్థితి

లేగాస్, ఆగస్టు18—నైజీరియాలోని మధ్య పశ్చిమరాష్ట్రం బియాఫ్రా తిరుగుబాటుదారుల చేతుల్లో వున్నది లేక నైజీరియా రివల్టిక్ సైన్యాల చేతుల్లో వున్నది నిర్ధారణగా తెలియరావడంలేదు.

మధ్య పశ్చిమరాష్ట్రానికి బ్రియాఫ్రా నాయకుడు లెఫ్టినెంట్ కల్నల్ ఓడుమెగ్వు ఓజుక్యు ఒక నైజీరియన్ కమాండర్‌ను బయమిందారు. కానిగతపోమవారంబియాఫ్రాలేక లాగోస్ అధీనంలోని ఈ స్వతంత్ర ప్రాంతానికి కాను పాలకునిగా బ్రిగేడియర్ విక్టర్ బాంజో ప్రకటించుకున్నాడు. ఈ మధ్య పశ్చిమ రాష్ట్రం రాజధాని బెనిన్.

షెడ్యూలు కులాల సంక్షేమానికి కృషి

రాజ్యసభలో శ్రీ చవాన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 18 — షెడ్యూలు కులాల, తెగల ఆర్థికస్థితిని మెరుగు పరచడానికి జరిగిన కృషి చాలా స్వల్పమని, ఇంకా జరగవలసిన కృషి చాలా వున్నదని హోంమంత్రి శ్రీ చవన్ నేడు రాజ్యసభలో వివరించారు. షెడ్యూలు కులాల, తెగల ఆర్థిక స్థితి అభివృద్ధికి ప్రభుత్వం రూపొందించిన ప్రాథమిక కార్యక్రమం అమలుకు సంబంధించి వివరిస్తూ శ్రీ చవన్ పైవిధంగా అన్నారు.

1966 వ సంవత్సరంలో స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి రివల్టికన్ పార్టీకి ఇచ్చిన హామీలను అమలుచేయడంపై నిధిలో నేడు 45 నిమిషాలపాటు జరిగిన చర్చలో వలపుడు హోం మంత్రిపై ప్రశ్నలవర్షం జరిపిందాడు.

రివల్టికన్ పార్టీ సమర్పించిన నూతన పథకం ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు శ్రీ చవన్ శ్రీ బి. కె. నైక్వాడ్‌కు తెలిపారు.

షెడ్యూల్డు కులాలు, తెగల సంక్షేమానికి ప్రభుత్వం సాధ్యమైనంతగా కృషి చేస్తున్నట్టు శ్రీ చవన్ చెప్పారు.

బోంబే ప్రధానిగా వుండగా 1965 జనవరిలో రద్దుఅయిన యునైటెడ్ కాంగోల మధ్య సంబంధాలు తిరిగి 17 వ తేదీ నుంచి పునరుద్ధరింపబడినట్టు కిన్షాసా వార్త.

జనవాక్యం

నాగార్జునసాగర్ ఆయకట్టు రోడ్లు

ప్రభుత్వంవారు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ప్రాంతంలో రోడ్లను మేజరు కాల్వలకు అనుగుణ్యంగా రోడ్లను వేయడానికి పంచదలించుకు పెడల్వాగల స్థలాన్ని పేకరిస్తున్నారు. ఇందువల్ల అక్కడ కొద్ది భూమిగల రైతులు వారికి వున్న భూమిని యావత్తూ కోల్పోతున్నారు. ఇదే భూమిని బలోగడ కాల్వలకు, ఇప్పుడు రోడ్డు వేయడానికి తీసుకోవడంవలన రైతులు వారి వ్యవసాయ జీవితానికి స్వస్తిచెప్పవలసి వస్తున్నది.

ప్రభుత్వంవారు తీసికొనే భూములకు ఇచ్చే నష్ట పరిహారం బహుస్వల్పం. ఎకరం నాలుగు నుంచి అయిదు వేల వరకు వుండగా ప్రభుత్వంవారు ఇప్పటికి నది, సంత్రేండు సంవత్సరాల క్రిత ఉన్న రేటు ఇవ్వడం చాలా విచారకరం. వారు ఇచ్చే నష్టపరిహారంతో తిరిగి భూమిని సంపాదించుకొనవలెనంటే బహుకొద్ది భూమి మాత్రమే వస్తుంది.

ప్రభుత్వంవారు కాల్వలకుగాని, రోడ్లకుగాని కావలసినంత భూమిని తీసికొనగా, మిలిగిన భూమి చిన్నాచిన్నమై సేద్యానికి పనికిరాక నిరుపయోగం అవుతున్నది. ఒకవైపున కొద్ది భూమి. మరొకవైపున కొద్ది భూమి మిగిలడంవలన వ్యవసాయం చేయడానికి వీలుకావడంలేదు.

ప్రభుత్వంవారు ఈ విషయాలను దృష్టిలో పుంచుకొని, ప్రస్తుతం వున్న రేట్ల ప్రకారం నష్టపరిహారం ఇవ్వడమో లేదా లోగడ కాల్వలకు వేసిన గట్లపై వెడల్పుగా చేసి రోడ్డుగా వినియోగింపడమో చేసి రైతులకు తగు మేలు చేకూర్చవలసినదిగా కోరుతున్నాను.

శిరిపురపు వెంకటరెడ్డి,
దిడుగు.

చక్కెరకొర్దుల మార్పిడి ఫార్సు

గుంటూరులో పండదాన వాడకందార్లు ఇక్కట్లు చెప్పనలవికాకుండా వున్నాయి. దుకాణాలవద్దకు వెళ్ళి అడిగితే, కొత్త కార్డులపై ఇస్తాము, అంతవరకు అమ్మవద్దని అధికారులు ఆదేశించినట్టు చెబుతున్నారు. కాని బ్లాకుమార్కెట్టులో ఎక్కువ ధర చెల్లించేవారికి ఎంత పరకు కావలసినా దొరుకుతున్నది కొత్తకార్డుల విషయమే ఏదారిందగా. కుటుంబాల పేరులు పేకరించి ముని సిపాలిటీవారికి ఇచ్చినట్టు తెలిసినది. వారు పతి కార్డులో మకొంతమంది ఇండ్లకు మాత్రమే వచ్చి వివరాలు పేకరించారు. వారికి ఇతవరకు కార్డుల పంపిణీ జరగలేదు. పండదార కావలసినవారు పట్టిట్ కొరకు తలా సప్లయి ఆఫీసరుగారి కార్యాలయం వద్ద గంటల తరబడి క్యూలో నిలబడి వుండవలసి వస్తున్నది. ఇది చాలా బాధాకరంగా వున్నది. కనుక త్వరితంగా పండదారులకు కొత్త కార్డులు ఇప్పించడం కాని, లేక పాతకార్డులపైనే పండదార పంపిణీ సక్రమంగా జరిపించడం కాని చేయించడంవలసినదిగా అందుకు సంబంధించిన అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

పచ్చిపులుసు రామలింగం,
గుంటూరు.

జడ్చర్ల బస్సు స్టాండు

ఇక్కడి రైలు స్టేషనుకు సమీపాన పంచాయతి ఉచితంగా ఇవ్వడానికి సమ్మతించిన స్థలంలో ప్రస్తుతం బస్సుస్టాండ్ వున్నది. నిత్యాపరాపరి 70-80 బస్సులు ఇక్కడికివచ్చ

శ్రీశైలం దేవస్థానం నిర్వహణలో లోపాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కర్నూలు, ఆగస్టు 18—

"శ్రీశైల దేవస్థానం పరిపాలన లోపాలను గురించి త్వరలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి దర్యాప్తు చేయకపోతే, శ్రీశైల యాత్రికులు కూడా పెక్కు కష్టాలకు గురికావలసి వస్తుంది" అని జిల్లాలోని ప్రముఖవ్యక్తి ఒకరు "ఆంధ్రజ్యోతి" ప్రతినిధికి తెలియజేశారు.

"శ్రీశైల క్షేత్రాన్ని దర్శించడానికి ప్రతి రోజు వందలాది యాత్రికులు ప్రత్యేక యాత్రా బస్సులలో వస్తున్నారు కాని, యాత్రికులను అక్కడ వసతిచేసే దిక్కు లేదు. అంతేకాదు. సత్రాలలో లైట్లు, నీరు కూడా దొరకదు. ఈ విషయాలను పర్యవేక్షణ చేయవలసిన కార్యనిర్వాహకాధికారి వుండరు. వున్నా నివాసం దేవస్థాన యాత్రికులు సదుపాయాలతో వెడుతున్నారు.

శ్రీశైల దేవస్థానం బస్సు మేనేజ్‌మెంటులో అవకతవకలు వుండడం వల్ల అనంతపురం నుంచి శ్రీశైలం వెళ్ళే రెండు బస్సుల రూట్లను కర్నూలు కొట్టివేయగా, తిరిగి వేశారు. ఉత్తర్వులు నడపవలసిన దుస్థితి ఏర్పడినది. అంతేకాదు. దేవస్థానం బస్సులలో పనిచేసే చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు అమర్యాద ప్రవర్తనల వల్ల ఆ బస్సులలో ప్రయాణించడానికి యాత్రికులు ఇష్టపడడం లేదు

దేవాలయంలో యాత్రికులు దేవదర్శనంకోసం వెళ్ళేందుకు సక్రమమైన పద్ధతులలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఆజ్ఞాయిస్తే కాని, దర్యాప్తు కాని లేదు.

దేవస్థానం కార్యాలయంలో పనిచేసే ప్రతి ఉద్యోగి ఒక పెద్ద ఆఫీసరు హోదాలో తమకు కావలసిన వారికి ఉచితంగా దేవాలయాల ప్రాంగణంలో విహారాలుచేయిస్తూ, షికారుకాలాడుతూ వుంటారు. ఆఫీసు వేళలో కూడా సత్రాలలోకి రాని.

ప్రతిరోజు బస్సులలో దేవస్థానం సిబ్బందికి చెందిన వారు మినహా యాత్రికులు వుండరు.

పోతే ప్రభుత్వ అతిథి గృహంలో వసతులు ఏమీ లేవు. అక్కడ పనిలేనివారు, బస్సులలో పనిచేసే చెకింగ్ ఇన్‌స్పెక్టర్ల వేధింపు నిలాపకేంద్రాలుగా అవుతాయి.

ఇలాంటి అవకతవకలు ఇంకా చాలా వున్నాయి. ఈ విషయాలు కార్యనిర్వాహకాధికారికి తెలిసినప్పటికి వారిపై ఎలాంటి చర్యలు తీసుకోనకపోవడంవల్ల శ్రీశైల దేవస్థాన పరిపాలన అధోగతికిపోతున్నది. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోనకపోతే, శ్రీశైలంలో అనారోగ్య ఇతర దుష్ఫలితాలు వలన యాత్రికులు మరింత కష్టపడవలసివస్తుంది. కనుక. దేవాదాయశాఖ కమీషనరు, మంత్రిగారు ఈ విషయంలో గట్టి చర్యలు తీసుకోవాలి" అని అయన వివరించారు

సినీ నటునకు ఈ యూనియనులో సన్మానం

లలితకళా సమితి ఆధ్వర్యాన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, ఆగస్టు 18— కృష్ణా జిల్లా ఉయ్యూరులో లలితకళా సమితి ఆధ్వర్యాన ప్రముఖ సినినటులు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావుకు మేళతాళాలతో కిక్కిరిసిన ప్రజాకోలాహలం మధ్య ఘనస్వాగతం ఇచ్చి మొన్న సన్మానించారు.

సభకు లలితకళా సమితి ప్రెసిడెంటు డాక్టరు శ్రీ ఎం. నాగభూషణరావు అధ్యక్షత వహించారు. ఉయ్యూరు సమితి అధ్యక్షులు శ్రీ కలపాల సూర్యప్రకాశరావు. జాతీయ కావికావిష్కరణ చేశారు. సినిపాట్రు అపోసియేషన్ కార్యదర్శి, ఆంధ్రజ్యోతి పటి ఎడిటరు శ్రీ తుర్లపాటి కుటుంబరావు లలితకళాసమితి కార్యదర్శి శ్రీ కేవరావు మున్నగు శ్రీ గుమ్మడి సత్కారతాత్పర్యం గురించి ప్రసంగించారు.

అనేక సంఘాలవారు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావును పూల మాలాలంకృతులు కావించారు.

కళాకారుల సహకార పరపతి సంఘం

స్థాపనకు తెనాలిలో నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, ఆగస్టు 18 — పట్టణ కళాకారుల సకలార్థ సాధక సహకార పరపతి సంఘాన్ని స్థాపించవలసిని స్థానిక కళాకారుల సంఘం వారు నిర్ణయించారు.

స్థానిక శంకరుని నృత్యం అవరణంలో ఇటీవలజరిగిన సంఘం కార్యనిర్వాహకవర్గం సమావేశానికి శ్రీ రాంపాటి అంజనేయులు అధ్యక్షత వహించారు.

జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినందున, సక్రమమైన ధరలకు మార్కెట్టులో లభ్యం కావందున, దాపరికాలతో బాధపడుతున్న ఈ సంఘం సభ్యులకు అవసరమైన కంట్రోల్ పరకలను ఈ సంఘం సభ్యులు 313 మందికి వెలవారీ కోటాలను మంజూరు చేయించవలసినదిగా తెనాలి రేషన్యూ విడజనల్ ఏరియా, గుంటూరుజిల్లా సప్లయి ఆఫీసర్లను అభ్యర్థించారు.

సంఘం సభ్యులు ఆన్‌సీజన్‌లో రాబడి లేక కుటుంబాలను పోషించుకోవడానికి విపరీతమైన ఆర్థిక బాధలకు లోనవుతున్నందున వీరికి పరపతి సౌకర్యాలు కలుగచేయడానికి నిర్ణయించారు.

పట్టణంలో "ఆడిటోరియం" నిర్మాణ విషయంలో మునిసిపాలిటీ సహాయాన్ని అర్థించడానికి, మునిసిపల్ హైస్కూల్‌లో వున్న "నాగకళా మందిరం" అవరణంలో నాటకాలు, నాటికల ప్రదర్శనలు జరుపుకోవడానికి అనుమతి కోరడానికి ఈ కింది వారితో రాయబారవర్గాన్ని నియమిస్తూ తీర్మానించారు: శ్రీయుతులు రావిపాటి అంజనేయులు, పఠాణి వెంకట్రామయ్య, కె రామమోహనరావు చౌదరి. ఎన్. పరమేశ్వరశర్మ. మాదుకూరి జాన్సన్.

"ఆడిటోరియం నిర్మాణానికి సంసిద్ధతను తెలిపి కృషిచేస్తున్న రోటరంక్లబ్బు వారితో నిర్ధారణ కార్యక్రమం వివరాలు తెలుసుకొనడానికి, పరస్పర సహకార సమస్యల పరిష్కారానికి ఈ కింది వారితో రాయబారవర్గాన్ని నియమిస్తూ తీర్మానించారు: శ్రీయుతులు రావిపాటి అంజనేయులు, పఠాణి వెంకట్రామయ్య, కె రామమోహనరావు చౌదరి. ఎన్. పరమేశ్వరశర్మ. మాదుకూరి జాన్సన్.

గోదావరిలో మునిగిన ఫిలిప్పీన్స్ అధికారి

కాటేరు సమీపంలో శవాన్ని వెలికితీసిన వైనం

రాజమండ్రి, ఆగస్టు 18— ఇక్కడకు మూడుమైళ్ళ దూరానగల కాటేరు వద్ద గోదావరిలో మునిగిపోయిన బొంబాయిలోని ఫిషరీస్ ఎడ్యుకేషన్ సెంటర్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న 24 సంవత్సరాల ఫిలిప్పీన్స్ ఫిషరీస్ ఆఫీసరు శ్రీ ఆర్. బుస్టీలో మృతి కలిగిన ప్రమాదం జరిగిన చోటుకు 25 గజాల దూరంలో 15 వ తేదీన వెలికి తీశారు.

శవపరీక్ష నిమిత్తం ప్రభుత్వ శ్రేష్ఠ కార్యాలయ అనుమతికి ఈ శరీరాన్ని పంపారని నేడు పోలీసులద్వారా అందిన వార్త ప్రకారం తెలుస్తున్నది.

వల్ కలెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్, పోలీసు డివ్యూటీ సూపరింటెండెంటు శ్రీ పి. వీరన్న. పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి జె మోహనరావు, టీమ్ ఇన్‌చార్జి ప్రొఫెసరు శ్రీ పి సి జార్జి పర్యవేక్షణలో మూడవ టౌన్ పోలీసు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎ శేషగిరి రావు ఈ విషయాన్ని దర్యాప్తు చేస్తున్నారు.

బిళ్ళలు కొనడానికి నిధులు లేవు!

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఆగస్టు 18 — స్థానిక మునిసిపాలిటీ ఆధ్వర్యాన నిర్వహిస్తున్న వాచకాలయాన్ని స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పిల్లలకు ముఠాయిలు పంచమని, వాటిని మునిసిపాలిటీ సరఫరా చేయగలదని మునిసిపల్ అధికారులు ప్రధానోపాధ్యాయులకు పర్యుత్తరాలు పంపారు.

తీరా ఉపాధ్యాయులు ఆఫీసుకు వెళ్ళి మిఠాయి డబ్బాలు ఇవ్వవలసినదిగా కోరగా, బడ్జెట్ లేకుండా వున్నదని చెబుతూ బిళ్ళలు, మిఠాయిలు సరఫరా చేయలేదు.

స్వాతంత్ర్య దినోత్సవం నాడు పిల్లలు ఉత్సాహంతో వాచకాలయానికి వెడితే బిళ్ళలు ఎందుకని కారణంగా విడుకా హడావుడితో ఇళ్ళకు తిరిగి వచ్చారు.

ఈ సంవత్సరమే పిల్లలకు ఇలాంటి నిరుత్సాహం కలిగినందుకు సంబంధితులు మునిసిపాలిటీ పైఖరికి విచారించారు.

గ్రామీణ సాంఘిక వర్క్ షాప్‌లు

కృష్ణాజిల్లాలో పునర్వ్యవస్థీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, ఆగస్టు 18—కృష్ణాజిల్లాలో గ్రామీణ సాంఘిక వర్క్షాపులు నెలకొల్పడానికి ఆయా వాడలో వి పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టరు పునర్వ్యవస్థీకరణ చేసిన పద్ధతిగా లోగడ అవనిగడ్డలో వున్న సెంటరును మొవ్వ, అవనిగడ్డ కలిపి తుల్లపల్లిలోను, లోగడ గూడూరులోవున్న సెంటరును బందరు, బంటుమిల్లి సమితులు కలసి పెడనలోను, పూర్వం అంగిలూరులో వున్న సెంటరును గుడివాడ కైకలూరు, మండవల్లి సమితులను కలసి మండవల్లిలోను తరువాయి సెంటరును తిరువూరుకు పక్క నున్నపేట మైలవరం సమితులకు విన్నన్నపేట సమితిలో, పూర్వం కొమాదులో వున్న దానిని ఉయ్యూరు, కంకిపాడు సమితులకుగాను ఉయ్యూరులోను, నూజివీడు, గన్నవరం సమితులకు తూము మూన్ జంక్షన్‌లోను, కంచికచర్ల, నందిగామ, జగ్గయ్యపేట సమితులకు నందిగామలోను గ్రామీణ సాంఘిక వర్క్షాపులను నెలకొల్పడానికి మొన్న జరిగిన జిల్లా ఎరిగేషన్ సమావేశంలో నిర్ణయించారు.

సంధ్యాల సమితితో

క్షామనిధికి విరాళం

సంధ్యాల, ఆగస్టు 18— సంధ్యాయతీ సమితి వారు సమాజ సేవకు వంద బస్తాల ధాన్యాన్ని స్థానిక ఫుడ్ కార్పొరేషన్ వారికి నీ గారు జిల్లాధికారికి అందజేశారు.

ఆకాశవాణి

ఆదివారం, ఆగస్ట్ 20

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం. సుప్రభాతం. 6.10 భక్తిరంజని. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 సూక్తి ముక్తావళి. 6.50 బజారు ధరలు. 6.55 విరామసంగీతం. 7.00 తెలుగులో వార్తలు. 7.15 వెలుగుబాట. 7.30 సమస్యాపూరణం. 7.55 విరామ సంగీతం. 8.15 ఈ మంచిపాట. 8.20 చిత్రసీమ. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచిరిలే. 11.00 ఆంగ్లంలో వార్తలు. 10.40 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

283 మీ (1060 కిలోసై)

మ॥ 2.00 చిత్రసరళి. 2.20 సుగంధ సంగీతం. 2.30 బర్మా కేటయే. సా॥ 10.00 జనగణమన. ప్రసార సమాప్తి.

మద్రాస్ - ఎ

416.7 మీ (720 కిలోసై)

ఉ॥ 6.00 వందేమాతరం.మంగళగానం. 6.40 బజారుధరలు. 6.55 వాద్యసంగీతం: 7.30 చిత్రగానం. 10.30 మధుర గీతం 10.55 ఆంగ్లంలోవార్తలుమ॥12.00 కీర్తనమాల. 12.30 సూర్యకాంతి. 1.30 వాద్యగోష్ఠి. 1.45 చిత్రగానం. 3.00 శ్రోతలు కోరిన పాటలు. 6.15 చిత్రగానం. 7.30 వ్యవసాయదారులకు. 8.15 రేడియో స్కూల్. 9.00 ఆంగ్లంలో వార్తలు. 10.30 చిత్రగానం. 12.00 జన గణ మన. ప్రసార సమాప్తి.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)

ఉ॥ 6.00 మద్రాసు ఎ వలె. 6.40 ఆంగ్లంలో వార్తలు. 6.45 మద్రాసు ఎ వలె. 7.00 తెలుగులో వార్తలు. 7.30 మద్రాసు ఎ వలె. 8.00 ఆంగ్లంలో వార్తలు. 8.30 కళారంగం. మ॥ 1.30 ఆంగ్లంలో వార్తలు. 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.00 ఆంగ్లంలోవార్తలు 6.30సాంఘిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు 7.00తెలుగులో వార్తలు. 7.15 వాద్య సంగీతం. 7.30 గీతమాలిక. 8.30 ఇతర ప్రాంత సంగీతం. 9.00 ఆంగ్లంలో వార్తలు. 9.15 ఢిల్లీనుంచి రిలే 10.30 ఆంగ్లంలో వార్తలు 10.35 వాతావరణ సూచన. జనగణమన. ప్రసార సమాప్తి.

ఇరిగేషన్ పథకాలపట్ల ప్రభుత్వం ప్రత్యేకాసక్తి

ఎదురుమొండి పంపింగ్ స్కీమును ప్రారంభిస్తూ మంత్రి సిద్దారెడ్డి వివరణ

శ్రీ ఎం. వి. కృష్ణారావు కృషికి ప్రముఖుల ప్రశంస

అవనిగడ్డ ఆగస్టు 17—

పతి నీటి బొట్టును వినియోగించి ప్రతి సెంటు భూమిని సాగు చేసి అధిక ఉత్పత్తిని సాధించడమే ప్రభుత్వం ధ్యేయమని, కనుకనే ఇరిగేషన్ పథకాలపట్ల ప్రత్యేకాసక్తిని కనబరుస్తున్నదని రాష్ట్ర నీటిపనరుల శాఖమంత్రి శ్రీ సీలం సిద్దారెడ్డి మొన్న మధ్యాహ్నం ఎదురుమొండి పంపింగ్ స్కీమ్‌కు ప్రారంభోత్సవం చేస్తూ అభిభాషించారు

సుమారు20లక్షల వ్యయంతో 4,700ఎకరాలసాగులో కిలేశులఎదురుమొండి పథకాన్ని మంత్రి ప్రారంభిస్తూ, రైతుల జీవన సమరాలను పెంచడం ప్రభుత్వం ఉద్దేశమని, బందరు, పాత్రెడ్డు భూములను సమస్త సహకార వ్యవసాయ సంఘాల ద్వారా పేదలకు పంచి సాగుకు తెచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినదని, మారుమూల గ్రామీణ ప్రజల అభివృద్ధికాంక్షనియమని, ఎడాదిలోగానే బందరులో ఎంపకం పూర్తి కాగలదని వక్కాణించారు.

సుమారు 2 350 బస్సుల అధికారోత్సవానికి దోహదించే ఈ పథకాన్ని వ్యూహరచనచేయడానికి దశాబ్ది కాలం పాటు శ్రీ ఎం. ఎ. కృష్ణరావు పరిశ్రమ కృషి అనన్య సామాన్యమైనదని మంత్రి శ్రీసిద్దారెడ్డి ప్రశంసిస్తూ, ఆయన నిర్విరామమైన కార్యక్రమాలతో మరి పదేండలో ప్రాంతం గ్రామాల స్వరూపమే వారి శోభాయమానం కాగలవని పేర్కొన్నారు.

సభకు కృష్ణా లా పరిషత్తు వైస్ చైర్మన్ శ్రీ మండలి వెంకటకృష్ణారావు ధ్యక్షత వహిస్తూ, ఈ పథకం వల్ల సాగుకు వచ్చే భూమిలో గల 2.200 ఎకరాల రిజిస్ట్రేషన్ భూమిని పేద్యానికై పేదలకు ఇవ్వవలెనని, వ్యవసాయానికి అనువుగా గల భూమిని దీరుపెట్టడం తగదని, గత మూడు నాలుగు దశాబ్దాలనుంచి బందరుభూములను సాగుచేస్తున్న పేదలకు పట్టాలను ఇవ్వాలని వలెనని, పట్టాలు ఇచ్చేవరకు వీటిని పరపరా చేయవలెనని మంత్రిని అభ్యర్థించారు.

ఈ ప్రాంతాన్ని యాత్రాస్థలిగా అభివృద్ధి చేయవలెనని, ఎలిపిట డబ్బు దీనికి కూడా సహకార రంగంలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని కాంక్షన్ చేయవలెనని ఎం.వి. కృష్ణారావు తమ అధ్యక్షోపన్యాసంలో కోరారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు ప్రసంగిస్తూ, శ్రీ ఎం. వి. కృష్ణారావు అనేక అవాంతరాలను ఎదుర్కొని దీనిని అమలు పరిచేటు కృషిచేశారని, మంత్రి శ్రీ సిద్దారెడ్డి ఇట్టి ఇతర పిటిషన్ దల పథకాలను కూడా వెంటనే పూర్తి చేయవలెనని సూచించారు.

కాసన సభ్యులు శ్రీ పి. లక్ష్మణరావు శ్రీ కమమూరి బోమేశ్వరరావు, శాసన మండలి సభ్యులు శ్రీ పంటా కృష్ణమూర్తి సభలో ఉపన్యసిస్తూ, సభకు అమలు శ్రీ కృష్ణరావు సల్పిన కృషికి అభినందనలు తెలిపారు. వక్తలు అందరు ఈ పథకానికి ప్రోత్సాహకులైన సంఘాయతీ మాజీ సర్పంచ్ కీర్తి శేషులు శ్రీ పైకం రామయ్యకు జోహార్లర్పించారు.

కృష్ణ పెంట్రల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు శ్రీ టి. వి. రామచంద్రరావు, డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీరు శ్రీ కె రామకృష్ణరావు పథకాలను గురించిన తమ వివేదికలను సమర్పించారు.

అవనిగడ్డ సమితి అధ్యక్షులు శ్రీఅన్నపు రెడ్డి సత్యనారాయణ అభినందనలతో సభ జయప్రదంగా సమాప్తమైనది

మంత్రి శ్రీ సిద్దారెడ్డికి కూనపూడి, తల్లపల్లి, మోపిదేవి, పులిగడ్డ, అవనిగడ్డ, బందరాయి చెరువు, నాగాయలంక వద్ద ప్రజలు ఎంపాయతీలవారు ఘనమైన స్వాగతం చెప్పారు. మంత్రి వెంట శ్రీయుతులు పి హెచ్. పాండురంగారావు, తాతా వెంకటస్వామి, వంబూరి వెంకట నరసింహరాజు, విజయవాడ సర్కిల్ సూపరింటెండెంటు ఇంజనీరు శ్రీ ఎస్. గోపాలన్ తదితర అధికార, అనధికార ప్రముఖులు పర్యటించారు.

పులిగడ్డ అక్విడక్టును మంత్రి శ్రీ సిద్దారెడ్డి పరిశీలించారు.

ఎదురుమొండిపంపింగ్‌స్కీమ్ ప్రారంభం కావడంతో ఆ ప్రాంతం ప్రజల ఆనందోత్సాహం అతిశయించాయి

పామర్రుల శ్రీ దొంతిరెడ్డి రామిరెడ్డి మృతి

పామర్రు, ఆగస్టు 18 కృష్ణాజిల్లా పామర్రులో శ్రీ దొంతిరెడ్డి రామిరెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈయన వయస్సు 55 సంవత్సరాలు. ప్రముఖ కాంగ్రెసు కార్యకర్త, స్థానిక వస్త్ర విశేషుల సంఘం మాజీ అధ్యక్షులు. ఆయన మరణంపట్ల సంతాపం వ్యక్తపరుస్తూ ఆరోజున వస్త్రాల మార్కెట్టును పూర్తిగా మూసివేశారు.

స్థానిక వస్త్రవిశేషుల సంఘంవారు శ్రీ రెడ్డికి సానుభూతిగా సభ జరిపారు. సంఘం వైస్ ప్రెసిడెంటు శ్రీ కతారి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. అపోసియేషన్ అధ్యక్షుడు శ్రీ దుగ్గిరాల రాధాకృష్ణరావు, శ్రీ అబ్దుల్ కయ్యూం, సెక్రటరీ శ్రీ పోలవరపు అప్పారావు, శ్రీ యర్రంశెట్టి పూర్ణచంద్రరావు, శ్రీ చొప్పకట్ల కోటేశ్వరరావు ప్రభృతులు శ్రీ రామిరెడ్డి గుణగణాలను ప్రశంసించారు.

నెల్లూరులో విద్యార్థుల ఊరేగింపు

హోటళ్ళలో తినుబండారాల ధరలు తగ్గించాలని కోరుతూ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

నెల్లూరు, ఆగస్టు 18— హోటళ్ళలో తినుబండారాల ధరలను తగ్గించాల్సిందిగా నెల్లూరు వీధులలో ఎస్. ఆర్. కాలేజి విద్యార్థులు, వి ఆర్. సి. హయ్యర్ సెకండరీ స్కూల్ విద్యార్థులు విన్న పెద్ద ఊరేగింపు జరిపారు.

ఊరేగింపు ప్రశాంతంగానే జరిగింది.

ఊరేగింపు జరుగుతూ వుండగా ట్రంకు రోడ్డుపై వున్న పెద్దపెద్ద హోటళ్ళ ముందు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నెల్లూరు పోలీసు సూపరింటెండెంట్ అనుమతిలేకుండా ఈ ఊరేగింపు జరిగినదట.

అయితే, ఇంతవరకు హోటళ్ళముందు పికెటింగ్ చేయడాన్ని విద్యార్థులు ప్రారంభించలేదు హోటళ్ళ వారు ధరలు యథాప్రకారం సాగుతూనే వున్నవి.

నరసరావుపేట సమితిలో టీచర్ల బచ్చిక విరాళాలు

ఫలితంగా 40 మందికి రిట్రెంచ్‌మెంటు నిలుపుదల

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నరసరావుపేట, ఆగస్టు 18— పేదల్లు బచ్చికంగా విరాళాలు ఇవ్వడానికి ముందుకు రావడంతో నరసరావుపేట సమితిలో రిట్రెంచ్ కావున్న 40 మంది ఉపాధ్యాయులకు ఉద్యోగాలు దక్కినాయి.

నరసరావుపేట పంచాయతీ సమితిలోని ఉపాధ్యాయుల సమావేశం మొన్న స్థానిక సిద్ధార్థ ఇంటర్మీడియట్ కాలేజిలో జరిగినది. సమితి ప్రెసిడెంటు శ్రీ దాసరేటి కృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రభుత్వంవారు విధించిన పది శాతం బర్సు తగ్గింపు పథకంవలన విధిలేక కొంత మంది ఉపాధ్యాయులను రిట్రెంచి చేయవలసి వచ్చినదని, ఆ పథకం కింద ఈ సమితిలో 40 మంది ఉపాధ్యాయులు నిరుద్యోగులయ్యే సమాదం ఏర్పడినది. కొత్తవల్ల సమితికి కలుగనున్న నిధుల కొరత నివారణకు తోడ్పడే చర్యలకు సహకరించిన పక్షంలో రిట్రెంచ్‌మెంటు నిలుపజేస్తానని, అందుకు సహకరించవలసినదిగా ఉపాధ్యాయులకు సమితి అధ్యక్షులు శ్రీ కృష్ణారెడ్డి విజ్ఞప్తి చేశారు.

వి. డి. ఓ. శ్రీ ఎన్. సిహెచ్. వెంకన్న పొదుపు చేయడంద్వారా బచ్చికంగా విరాళాలివ్వడానికి అంగీకరిస్తే ఎవరినీ రిట్రెంచి చేయకుండా వుండడానికి వీలు కలదని చెబుతూ, అందుకు సమాధానాయ సద్దతులను వివరించారు.

విద్యాధికారి శ్రీ వి. దేవసహాయం కూడా సమర్థించిన పిదప ఉపాధ్యాయులు తమ జీతంలో కొంత మొత్తాన్ని బచ్చికంగా విరాళం ఇవ్వడానికి అంగీకరిస్తూ, తమ జీతాలు మంచి ప్రతి నెలా మినహాయించుకోవడానికి అనుమతించారు.

ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది సహకారంతో ఎలా నరసరావుపేట సమితిలో రిట్రెంచిమెంటును నిలుపదల చేయడానికి నిర్ణయించామని తెలియజేస్తూ వి. డి. ఓ. శ్రీ ఎన్. సిహెచ్. వెంకన్న ఇందుకు తోడ్పడిన వారికి అభినందనలు తెలిపారు.

బందరులో బియ్యం కరవు

డిపోలకు సరకు సరఫరాకాని వైనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) బందరు, ఆగస్టు 18—

ఇక్కడ బియ్యం లభించడంలేదు. 106 చౌకధర బియ్యం డిపోలలో ఒకటి, రెండింటిలో మినహా ఏ డిపోలోను బియ్యం నిల్వలు లేవు. ప్రజలు సంచులు పుచ్చుకొని డిపోలచుట్టూ తిరుగుతున్నారు. గింజకూడా లభించని కారణంగా నిరుత్సాహంతో తిరిగి వెడుతున్నారు.

గతనెల 30 వ తేదీన 12 రోజులకు రోజుకు ఎకిడిపోకు మూడు క్వింటాల్సు చొప్పున 35 క్వింటాల్సు కేటాయించారు. ఆ తరువాత డిపోలకు బియ్యం లేవు.

ఏ మిల్లులో ఎన్ని బియ్యం నిలువవున్నది అధికారులకు అవగాహనకొనట్టుభావిస్తున్నారు. ప్రజలు బియ్యంలభించక కడుకటలాడుతున్నా అధికారులు ఎలాటి చర్యలు తీసుకొనక పోవడం. డిపోలకు బియ్యం సరఫరా చేయక పోవడం ప్రజలకు విస్మయం కలిగిస్తున్నది.

మొన్నటివరకు డిపోలో ఇచ్చే నాసిరకం బియ్యాన్ని పట్టణ పౌర సమితి అధికారులకు చూపి, ప్రజలు పడుతున్న ఇబ్బందులను వారి దృష్టికి తీసుకువచ్చి పద్రపు వంపిణీలకు, మంచి బియ్యం సరఫరాకు మూలన చిద్చారు. అధికారులు అలాగేనని సమాధానమిచ్చారు. కాని డిపోలలో బియ్యం మాత్రం లేవు.

ఇక్కడకు అనేకపూరిళులై నిండిపుకుంటున్నారు.

వేమూరి సీతారామశాస్త్రి గురుజాడ రాఘవశర్మ, కాకాని సరసింహారావు, అన్నవల్లి లక్ష్మణస్వామి, అద్దేపల్లి రామమోహనరావు స్వీయ కవితలను గానంచేశారు.

జిల్లా పౌర సంబంధాలాధికారి శ్రీ కమిడిపాటి జగన్నాథరావు కవులకు, అహ్వానితులకు తొలుత స్వాగతం చెప్పారు. కలెక్టరు సర్సనల్ అసిస్టెంట్ శ్రీ కె. హనుమంతరావు కవులను పూలమాలలతో సత్కరించారు.

శ్రీ సి. వి. అవధాని

బందరు, ఆగస్టు. 18—శ్రీ సి. వి. అవధాని కృష్ణాజిల్లా సెషన్స్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించారు. శ్రీ వి. భాస్కరరాజు అకస్మిక మరణం వల్ల ఏర్పడిన ఖాళీలో శ్రీ అవధానిని ఇక్కడ నియమించారు

డాక్టరు పి. అర్జునరావు

బందరు, ఆగస్టు 18—కృష్ణాజిల్లా మెడికల్ ఆఫీసరు ఆఫ్ హెల్త్ బాధ్యతలు స్వీకరించారు. డాక్టరు పి. అర్జునరావును నియమించారు. గత శుక్రవారం ఆయన బాధ్యత తీసుకున్నారు. డాక్టరు ఎం. పి శర్మను వరంగల్లు బదిలీ చేశారు.

దుకాణాలకు ఆదివారం సెలవు సమస్య

బందరు, ఆగస్టు 18— షాప్స్ ఎస్టాబ్లిషుమెంటు చట్టాన్ని అనుసరించి ప్రతి దుకాణం ఆదివారం తప్పని సరిగా మూసివేయవలెనన్న నిబంధన వ్యాపారుల పాలిట యమపాశమైనదని, వర్తక సంఘం ఆదాయం నాటి ప్రజాహిత కార్యక్రమాలకు ఇందువల్ల తీవ్రనష్టం వాటిల్లినదని వివరిస్తూ బందరు కిళ్ళీ, బీడీ పోడా వర్తకసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ నాయుడు నాగేశ్వరరావు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి, కార్మిక మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీకి వినతి పత్రాలను సమర్పించారు.

ఈ విషయమై శ్రద్ధగా పరిశీలించగలమని, కిళ్ళీ బీడీ, పోడా దుకాణాలకు ఈ నిబంధన సడలింపడానికి సుముఖంగా వున్నట్టు మంత్రులు తెలియజేసినట్టు శ్రీ నాయుడు నాగేశ్వరరావు వెల్లడించారు.

హైదరాబాద్‌లో ఉత్పత్తిఅవుతున్న సిగరెట్లు మామూలు ధరలకు లభించక బాకు మార్కెట్ జరుగుతున్న కారణంగా అకంపెనీల యజమానులకు కూడా శ్రీ నాయుడు నాగేశ్వరరావు వినతి పత్రాలను సమర్పించారు. అందుపై అధికారులు ఇకమీదట సిగరెట్లు మామూలు ధరలకు ప్రజలకు అందచేయగలమని హామీ ఇచ్చారు.

కవి సమ్మేళనం

బందరు, ఆగస్టు 18—స్వాతంత్ర్య దినోత్సవ వందర్భంగా కలెక్టరు ఆఫీసు బహిరంగ రంగస్థల వేదికపై కవిసమ్మేళనం నిర్వహించారు శ్రీ అవుటపల్లి హనుమంతరావు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు

వాటుపాగాకు నిల్వల విడుదలకు కృషి

గుంటూరు సదస్సులో శ్రీతిమ్మారెడ్డి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) గుంటూరు ఆగస్టు 18—

నాటుపొగాకు నిల్వల విడుదలకు జరుగుతున్న కృషిని నిన్న ఇక్కడ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి వివరించారు.

ఇండియన్ చేంబర్ ఆఫ్ కామర్సు తన సంస్థలో కాసనసభ్యులు జి. రామస్వామి రెడ్డి అధ్యక్షతన జరిగిన నాటుపొగాకు సదస్సులో శ్రీతిమ్మారెడ్డి ప్రసంగిస్తూ, "ఈనాడు ఆందోళనల ద్వారా వినా ఏ సమస్య పరిష్కారంకావడంలేదు. అందువల్ల మాగుడువు శ్రీరంగంగారు అన్నట్టు రైతులకు సంఘాల అవసరం.

"రైతులుసంఘాలు పెట్టుకొనితమసమస్యలను పరిష్కరించుకోవడానికి రాయబారాలు, ప్రదర్శనలు, పత్రికాద్వారా గట్టి ప్రయత్నాలు చేయవలసిన అగత్యం ఎంతైనా వున్నదీ" అన్నారు.

ప్రతి పంట విషయాన్ని అయన ప్రస్తావించి, దీనిపై సుంకాన్ని తగ్గిస్తే రైతులు గిట్టుబాటు ధర లభిస్తుందని రైతుల వద్ద వున్న పరకు నడుపడం కాకపోతే మిల్లులు ఆడడం కష్టం అని, పన్నులవల్ల కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయాన్ని పొందుతాయని అందులో సంరక్షణ రైతులకుసహాయం చేసి ఆదుకోవలెనని కోరారు.

"ఇటీవల హైదరాబాద్‌లో జరిగినపొగాకు సదస్సులో పూచించినట్టు పొగాకుబోర్డు ఏర్పాటు చేయడం మంచిది. ఇందులో అనుభవం లేని వారు ఉద్యోగులుగా వున్నారు. వారికి ఇక్కడివారు సాధక బాధకాలు అర్థంకావు పొగాకు ఉత్పత్తిదారులు బిక్కెజు దూటీవల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. అమ్ముడుపోని పరకను తక్కువ రకపు బీడీ ఎగరేట్లను తయారు చేసికొడానికి అవకాశం కల్పించాలి పొగాకు గాక ప్రత్తి, మిర్చి, ఒకకమిటి ప్రజలాభివిషయంలోను ఉత్పత్తిదారులకు జరగవలసిన సహాయం జరగాలి. పెడ్డార్డ్ బ్యాంకులుకూడా వ్యాపారులకు వలె రైతులకు సరియైన సహాయపడకపోవడం విచారకరం. అందువల్ల నేరుగా కేంద్ర సహాయాన్

సినీ పరిశ్రమాభివృద్ధికి ప్రత్యేకశాఖ ఆవశ్యకత

ప్రముఖ నటుడు జగ్గయ్యకు గుంటూరులో జరిగిన సన్మాన సభలో సూచన

ఇరువురు మంత్రులకు పౌర సన్మానం కూడా

("ఆంధ్రజ్యోతి" పత్రికి) గుంటూరు, ఆగస్టు 18—

చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికై ప్రభుత్వంలో ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత కలదని ప్రఖ్యాత సినీ నటులు, పౌరమైత్రి సభ్యులు శ్రీ కొంగర జగ్గయ్యకు నిన్న ఇక్కడ జరిగిన సన్మానం సభలో సుప్రసిద్ధ రచయిత శ్రీ ఆరుద్ర సూచించారు.

స్థానిక గాంధీ పార్కులో జరిగిన పెద్ద బహిరంగసభలో రాష్ట్రమంత్రులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి, శ్రీ కోటం సిద్ధారెడ్డి, సినీనటులు శ్రీ కె. జగ్గయ్యగార్లకు పౌర సన్మానం జరిగినది. సభకు రాష్ట్ర మంత్రి శ్రీ వెలగపల్లి సత్యనారాయణరావు అధ్యక్షత వహించారు.

మునిసిపల్ చైర్మన్, శాసనసభ్యులు శ్రీ కోట్రోలు హనుమయ్య పురపాలక సంఘం తరపున సన్మాన పత్రాన్ని సమర్పిస్తూ, వివిధ రంగాలలో వారు చేసిన ప్రజాసేవలను శ్లాఘించారు. తమకు జరిగిన పౌరసన్మానానికి సన్మానితులు ఉచితమైన ప్రత్యుత్తర మిచ్చారు.

శ్రీ కొంగర జగ్గయ్య సన్మాన సభకు రాష్ట్ర మంత్రి శ్రీ కోటం సిద్ధారెడ్డి అధ్యక్షత వహించారు. తొడత శ్రీ శిలాసందీప్ స్వాగతం చెప్పారు. ప్రముఖులు పంపిన సందేశాలను శ్రీ ఎస్. దివాకర్ చదివారు. స్థానిక పిలింపాన్సు అసోసియేషన్ పక్షాన శ్రీ ఆర్.వి. ఎస్. సుబ్బారావు శ్రీ జగ్గయ్యకు సన్మాన పత్రాన్ని సమర్పించారు. వాలాసందీప్రం, పిల్లలు సినిమా క్లబ్బువారు కూడా సన్మానపత్రాన్ని ఇచ్చారు. శ్రీ దీక్షితులు, శ్రీ రవిశుమార్ శ్రీ జగ్గయ్యను ప్రశంసిస్తూ పద్యాలను చదివారు.

అహ్వానసంఘం అధ్యక్షులు శ్రీ కోట్రోలు హనుమయ్య తమ స్వాగత సన్మానంలో శ్రీ జగ్గయ్య నటనాకౌశలాన్ని కొనియాడారు.

వక్తృత్వశీలి శ్రీ సిద్ధారెడ్డి తమ ప్రసంగంలో సినీ రంగంలో శ్రీ జగ్గయ్య చేపట్టిన కార్యక్రమాలను, ఆశయాలను వివరించి విద్యార్థి దశనుంచి పార్లమెంటు సభ్యుని వరకు కల ఆయన జీవిత విశేషాలను, సాంఘిక, సాంస్కృతిక, రాజకీయ రంగాలలో ఆయన చేసిన సేవలను ప్రశంసించారు.

సభకు రాష్ట్ర మంత్రి శ్రీ వెలగపల్లి సత్యనారాయణరావు ప్రారంభిస్తూ, సినీ రంగంలో గుంటూరు జిల్లా వహించిన ప్రముఖ పాత్రలను వివరించి, నాటకాలలో, సినిమాలలో శ్రీ జగ్గయ్య నటనా విశేషాలను కొనియాడారు. శ్రీ జగ్గయ్య సన్మాన సందర్భాన ప్రముఖ కవయిత్రి శ్రీ ఆరుద్ర అవిచ్ఛిన్నంగా పాడుతూ, "ఇది కళాసౌందర్యులకు మహోదయం. గద్య, పద్య, గేయ సంకలనం ఇది. ప్రముఖుల వ్యాసాలు వున్నాయి. నేగా, చిత్రకారుడుగా, పాత్రికేయునిగా నటుడుగా ఆయన చూపిన ప్రతిభను వివరించారు. వీరి తండ్రిగారే దక్కటి కళాకారులు. తన సర్వస్వాన్ని కళాభిమానులు సేవకే అర్పించిన శ్రీ సీతారామయ్య వీరి తండ్రి. వీరి కళానైపుణ్యాన్ని వివరించాలంటే సూర్యుని దివిటీతో చూపించడమే. ఆయన అంతర్జాతీయ ప్రఖ్యాతినార్జించారు." అని అభివర్ణించారు శ్రీ ఆంధ్ర భాషా సమితి సభ్యులను పరిచయించి, ఆంధ్ర భాషకు జరుగుతున్న అన్యాయాన్ని పరిహరించి సమర్థించారు దేశ క్షేమం దృష్ట్యా కళాత్మకమైన జీవితాన్ని గడిపివలెనని ఆయన అన్నారు.

మద్రాసు సిద్ధ నటులు శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు ప్రసంగిస్తూ, సినిమారంగంలో పలు రాజకీయ రంగంలో కూడా ఉన్నతమైన స్థానాన్ని పొంది వున్నత పదవులను అంది ఆ పదవులకే రాణింపు తెచ్చిన శ్రీ జగ్గయ్యను కొనారు.

తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు చెబుతూ శ్రీ జగ్గయ్య ఈ రాజకీయ జీవితానికి పునాదివేసిన నా అభివృద్ధికి కాంక్షించిన ఆంధ్రులందరికీ, ఆప్తులకు, శ్రేయోభిలాషులకు, అంతా పాటి వెంకటరామయ్యగారు, వారికి నా కృతజ్ఞతాభివందనాలు అన్నారు.

మునిసిపల్ వైస్-చైర్మన్, శాసన సభ్యులు శ్రీ కంక్కాయల అంకమ్మ కృతజ్ఞతలు తెలియజేశారు.

సాంస్కృతిక, మైత్రి సంఘాలు

ఉదయం భారత పోపులేట్ సాంస్కృతిక సంఘం, భారత ప్రజాతంత్ర జర్నలిస్టుల మైత్రి సంఘం వారి యాజమాన్యాన శ్రీ లక్ష్మీ నిక్షేపం ప్యాలెస్‌లో శ్రీ పి.వి. ఎన్. రావు అధ్యక్షతన జరిగిన సభలో ప్రఖ్యాత సినీ కళాకారులు జగ్గయ్య, శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు తమ విదేశ పర్యటనల విశేషాలను గురించి ప్రసంగించారు. శ్రీ కె. ఎస్. రావు స్వాగతం చెప్పారు. శ్రీ నెబూరి సత్యనారాయణ వక్త వాయిద్యంతో ప్రార్థన చేశారు. శ్రీ వనిశాలం విరభద్రరావు అభినందనలతో సభ జయప్రదంగా ముగిసినది.

డాక్టర్ ఎ. టి. ఎం. ఖాదర్

హైదరాబాద్, ఆగస్టు 18 — మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ డాక్టర్ ఎ.టి.ఎమ్. అబ్దుల్ ఖాదర్ 18వ తేదీన రిటైర్ అయినారు. డాక్టర్ బి. భూషణరావుకు సదివీ బాధ్యతలను అప్పగించారు.

మీ ఫ్యూయల్ ఇన్జక్షన్ ఎక్విప్‌మెంట్ ఉత్తమంగా పనిచేయుట కొరకు అసలైన మైకో పార్ట్స్ కొనండి



మోటార్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్,
బెంగుళూరు

MICO LICENCE BOSCH

అమోదింపబడిన రిప్రెజెంటేటివ్స్

మద్రాసు డీజిల్ హౌస్, గోపాల్ శెట్టి రోడ్, విజయవాడ 2 ● నేషనల్ ఆటో & ఇంజిన్ వర్క్స్, కాళేశ్వర రావు రోడ్, బకింగ్‌హామ్ పేట పి. ఓ. విజయవాడ ● కడియాల ఆటోమోటివ్స్, బ్రాంచ్ రోడ్, గుంటూరు-1 ● ప్రీమియర్ ఎలక్ట్రికల్, 'మిల్క్ కలర్' 141, రాష్ట్రపతి రోడ్, సికందరాబాద్ ● శ్రీ రామదాస్ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ (ప్రైవేట్) లిమిటెడ్, పి. బి. నెం. 42, మహాత్మా రోడ్, కాకినాడ-1 ● శ్రీ రామదాస్ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, కోలాయం స్ట్రీట్, బందరు రోడ్, విజయవాడ 2 ● శ్రీ రామదాస్ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, పోతార రోడ్, బ్రాంచ్ ఆఫీస్, ఎక్. విశాఖపట్నము-4 ● స్వస్తిక్ డీజిల్ & ఇంజినీరింగ్ కార్పొరేషన్, రంగనాయకుల పేట, బ్రాంచ్ రోడ్, నెల్లూరు ●

ASP-MICO-170 TEL.



క్రీడాభిరామం

బుచ్చిబాబు క్రికెట్ ఫైనల్ :

ఐ. టి. ఐ. బెంగుళూరుపై హైదరాబాద్ బ్లూస్ విజయం

మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం ఫలితంగా

చెన్నపాక్‌లో మొన్న హైదరాబాద్ బ్లూస్, ఐ.టి.ఐ బెంగుళూరు జట్టుల మధ్య జరిగిన బుచ్చిబాబు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటు ఫైనల్‌లో హైదరాబాద్ బ్లూస్ జట్టు మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యంతో విజయాన్ని కైవసం చేసుకున్నది

అబ్దుల్ హాయ్ ఉత్తమంగా బ్యాట్ చేసినందువల్ల. హైదరాబాద్ బ్లూస్‌కు మొదటి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం లభించింది తుదకు ఆ ఆధిక్యంవల్లనే విజయాన్ని బ్లూస్ జట్టు కైవసం చేసుకోగలిగింది.

అబ్దుల్ హాయ్ హైదరాబాద్ జట్టుకు 66 పరుగులను సాధించి పెట్టారు.

ఐ.టి.ఐ. బెంగుళూరు జట్టులో వీరవరదరాజ్ బౌలింగ్‌లో అపూర్వ ప్రతిభను ప్రదర్శించారు.

ఉత్తమ బ్యాటింగ్ బహుమతి అబ్దుల్ హాయ్‌కి, ఉత్తమ బౌలింగ్ బహుమతి వరదరాజ్‌కు ఇవ్వబడినది. ఇండియా సమేంట్స్ సంస్థ ఈ బహుమతులను ఇచ్చింది.

హైదరాబాద్ జట్టు మొదటి బ్యాట్ చేసి ది. అబ్దుల్‌హాయ్, అహీద్‌ల తోడ్పాటుతో హైద్రాబాదీ బూసి జట్టు స్కోరు అయిదు వికెట్ల నష్టానికి 56 పరుగుల నుంచి ఆరు వికెట్ల నష్టానికి 141 పరుగులకు పెరిగింది.

హైదరాబాద్ ఇన్నింగ్స్ 230 నిమిషాలలో సమాప్తమయింది.

బెంగుళూరు జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 87 పరుగులకే ఆలౌట్ అయింది.

హైదరాబాద్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో ఇన్నింగ్స్‌కు మూడు వికెట్ల నష్టానికి 89 పరుగులను సాధించి డిక్లేర్ చేసింది.

స్కోరు వివరాలు

హైదరాబాద్ బ్లూస్ మొదటిఇన్నింగ్స్: కృష్ణమూర్తి 0, సుల్తానీ పలేం 11, మాన్‌సింగ్ 21, ముంతాజీ 11, నాసేరీ మెహతా 0, అబ్దుల్ హాయ్ లాల్ 66, అహీద్ 40, గోవిందరాజ్ 22, ఖాదర్ హుస్సేన్ 10, మోహన్ 4, జయరాం నాటౌట్ 1, ఎక్స్‌ట్రా 11, మొత్తం 197 పరుగులు.

వికెట్ల పద్ధతి: 1-0, 2-22, 3-41, 4-41, 5-56, 6-141, 7-176, 8-183, 9-194.

బౌలింగ్: అనంతరామ్ 8-2-17-1, వరదరాజ్ 30-4-8-69-8, వాసుదేవమూర్తి 13-0-37-0, రాజగోపాల్ 6-1-28-0, లక్ష్మీనారాయణ 10-0-35-0.

హైదరాబాద్ బ్లూస్: (రెండవ ఇన్నింగ్స్): మాన్‌సింగ్ 22, నాసేరీ మెహతా 13, గోవిందరాజ్ 6, ఖాదర్ హుస్సేన్ నాటౌట్ 38, మోహన్ నాటౌట్ 9, ఎక్స్‌ట్రాలు 1, మొత్తం (మూడు వికెట్లకు) 89 పరుగులు డిక్లేర్డ్.

వికెట్ల పద్ధతి: 1-19, 2-21, 3-63.

బౌలింగ్: అనంతరామ్ 6-0-24-1, వరదరాజ్ 11-2-31-1, రాజగోపాల్ 6-0-25-1, మధుసూదన 1-0-6-0.

బెంగుళూరు జట్టు (మొదటిఇన్నింగ్స్): 87 పరుగులు.

రెండవ ఇన్నింగ్స్: గోవిందరాజ్ 54, శ్యామన్న 22, అనంతరామ్ నాటౌట్ 10, లక్ష్మీనారాయణ 17, శ్రీనివాసన్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు 5, మొత్తం 6 (మూడు వికెట్లకు) 108 పరుగులు.

వికెట్ల పద్ధతి: 1-46, 2-81, 3-107.

బౌలింగ్: గోవిందరాజ్ 5-0-22-0, అబ్దుల్ హాయ్ 2-0-11-0, అహీద్ 4-0-28-1, మోహన్ 4-0-20-1, నాసేరీ మెహతా 5-1-32-1.

అగ్నేయ రైల్వే క్రికెట్ టైటిల్

మెట్రోక్లబ్ కైవసం

విశాఖపట్నం, ఆగస్టు 18 — మెట్రో క్రికెట్ క్లబ్ "సి", అగ్నేయ రైల్వే జట్టుల మధ్య సంగీతవారంనాడు ఇక్కడ జరిగిన

హైదరాబాద్‌లో "చక్రవర్తి చిత్" ప్రారంభోత్సవం సందర్భంలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని, వేదికపై శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, శ్రీ అదుర్తి సుబ్బారావు గారను చూడవచ్చు.

బర్హంపూర్ ఆందోళనలో అరెస్టు అయిన వ్యక్తులు

వెంటనే విడుదల చేయాలని ఒరిస్సా ప్రభుత్వం నిర్ణయం

భువనేశ్వర్, ఆగస్టు 18— బర్హంపూర్ పట్టణంలో తెలుగు సినిమాల ప్రదర్శనకు వ్యతిరేకంగా జరిగిన ఆందోళన సందర్భంగా అరెస్టు చేయబడిన వ్యక్తులను వెంటనే విడుదల చేయాలని ఒరిస్సా ప్రభుత్వం ప్రకటించినది.

144వ సెక్షనును ఉల్లంఘించినందుకు మోపబడిన కేసు మరి కూడా కొనసాగుతుందని నిన్న అధికారిక్యా ప్రకటించడం జరిగింది.

బర్హంపూర్‌లో ప్రశాంత పరిస్థితి త్వరితంగా పునరుద్ధరించే నిమిత్తం 144 సెక్షన్ క్రింద విధించబడిన నిషేధపు ఉత్తర్వులను ఎత్తివేయడం జరిగింది.

బర్హంపూర్ విద్యార్థుల కోర్కెల గురించి మొన్నమాట్లాడుతూ విద్యార్థుల ప్రతినిధివర్గం ముఖ్యమంత్రితో శ్రీ ఆర్. ఎస్. సింగ్‌దేవ్‌తో జరిపిన చర్చల పరిణామంగా ఈ నిర్ణయం కైకొనడం జరిగింది.

విద్యాసంస్థల మూసివేత

14 వ తేదీనుంచి 12రోజులపాటు

భువనేశ్వర్, ఆగస్టు 18 — బరంపురంలో ప్రాథమిక పాఠశాలలు మినహా మిగతా విద్యాసంస్థలను 14 వ తేదీ నుంచి 12 రోజులపాటు మూసివేసినట్లు అధికారిక్యా ఇక్కడకు వర్తమానం చేరింది.

స్థానిక సినిమాహాలులో తెలుగుచిత్రాన్ని ప్రదర్శించడంతో ఆగస్టు అయిదవ తేదీ నుంచి విద్యార్థులు ఆందోళన ప్రారంభించారు. ఆ తర్వాత ఒరియా ప్రజల ప్రయోజనాలను కాపాడడానికి ఎనిమిది అంశాల పథకాన్ని నూదించారు.

ఈ ఆందోళన సందర్భంలో పోలీసులు 17 మందిని అరెస్టుచేశారు.

14వ తేదీనుంచి బరంపురం సినిమా థియేటర్లలో ఒరియా సినిమాలను మాత్రమే ప్రదర్శిస్తున్నారు.

శ్రీ గోపాలరెడ్డికి నెల్లూరు స్టేషన్‌లో ఘన స్వాగతం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, ఆగస్టు 18— ఉత్తరప్రదేశ్ గవర్నర్ శ్రీ వి. గోపాలరెడ్డికి నెల్లూరు స్టేషన్‌లో దాదాపు రెండువేలమంది ప్రజలు ఘనమైన స్వాగతం ఇచ్చారు

కలెక్టరు శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ ఆర్. రామచంద్రారెడ్డి, శ్రీ తంగిరాల శేఖరరెడ్డి, శ్రీ టి.ఎ. సుబ్బారావు, శ్రీ పి. శంకర్, శ్రీ ఆర్. సుబ్బరామరెడ్డి, శ్రీ ఎమ్. మారుతీరావు, ప్రభృతి ప్రముఖులు శ్రీ గోపాలరెడ్డికి పూలమాలలను వేశారు.

"శ్రమించి దేశాన్ని సంపన్నంచేయండి"

ముఖ్యమంత్రి స్వాతంత్ర్య దినోత్సవ సందేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18— "మన దేశాన్ని పటిష్టంచేసి, మహత్తరమైన దేశంగా రూపొందించడానికి శ్రమించండి. ఇంకా శ్రమించండి" అని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా 15వ తేదీన రేడియోలో ప్రసంగిస్తూ సందేశం ఇచ్చారు.

"కష్టించి పనిచేయండి. అధికంగా మన శ్రమను నిర్మాణాత్మకమైన కార్యకలాపాలలోకి మళ్ళించండి. అందువల్ల రానున్న తరాలవారు సౌభాగ్యవంతమైన సమాజంలో నివసించడానికి చేయగలినదంతా ఈ తరంవారుచేశారు అనే పేరును మనం దక్కించుకుందాము" అని ప్రధాని నెహ్రూ ఒక సందర్భంలో అన్నమాటలను శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ రేడియో ప్రసంగంలో గుర్తు చేశారు.

దేశం అందులోను ప్రత్యేకంగా రాష్ట్రం సాధించిన సర్వతో ముఖాభివృద్ధిని గురించి ఆయన వివరించారు. రాష్ట్రంలో పరిశ్రమలు, ఆర్థిక ఇబ్బందులను గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్, నాగార్జునసాగర్ జలాల వినియోగం ఇలా రాష్ట్రం సాధించినవాటిలో కొన్ని అని ఆయన అన్నారు.

పరిశ్రమల అభివృద్ధి అనువైన వాతావరణం కల్పించడంలో రాష్ట్రంలో విప్లవకారక ప్రతిపత్తిగల కార్యక్రమాలు గణనీయమైన మార్పు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర విద్యామంత్రి ఢిల్లీ పయనం

హైదరాబాద్, ఆగస్టు 18— విద్యా శాఖ కార్యదర్శి శ్రీ ఎమ్. రమేశన్, హయ్యర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ ఎల్. బుల్లయ్య పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్ డైరెక్టర్ శ్రీ పి. రాజగోపాల్, టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ టి.ఆర్. దాసులతో సహా విద్యామంత్రి శ్రీ టి. వి. రావులు 17వ తేదీన ఇక్కడి నుంచి ప్రయాణమై ఢిల్లీ వెళ్ళారు.

ఢిల్లీలో వీరు వారం రోజులపాటు ఉంటారు.

విద్యా రంగంపై కొఠారి కమిషన్ చేసిన సిఫారసులను గురించి భాషావివాదం గురించి చర్చించడానికి అఖిల భారత స్థాయిన జరుగుతున్న సదస్సులో పాల్గొంటారు.

ఏజన్సీ ప్రాంతాలలో పరిస్థితి పరిశీలన

రెవిన్యూమంత్రికి ముఖ్యమంత్రి ఆదేశం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18— విశాఖపట్నం శ్రీకాకుళం ఏజన్సీ ప్రాంతాలలో గిరిజన ప్రజల ఆందోళన సందర్భంగా జరుగుతున్న సంఘటనల గురించి పరిశీలన నిమిత్తం ఆ ఏజన్సీ ప్రాంతాలలో పర్యటించవలసిందిగా రెవిన్యూమంత్రి శ్రీ పి. వి. రాజును ముఖ్యమంత్రి ఆదేశించారు.

ఏజన్సీ ప్రాంతాలలో పరిస్థితి "పూర్తిగా అదుపులో" వున్నదని, అయినప్పటికీ ఈ సమస్యకు మూలకారణాలను పరిశీలించి పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించినట్లు వారితో అన్నారు.

తూర్పు పాకిస్తాన్‌లోని పొద్దుటిల్లా జిల్లా జమాడాపూర్ పోలీసులలో ఒక గ్రామంలో ఈ మధ్య ఒక కుటుంబంలోని తొమ్మిది మంది వ్యక్తులలో ఎనిమిదిమంది విషాహారాన్ని తినడంవల్ల చనిపోయారని తకాకా వార్త.

విపణి వీధి

బులియన్ మార్కెట్

విజయవాడ, ఆగస్టు 18—

వెండి 1 కిలోగ్రాము	366.00
" 10 గ్రాములు	3.70

కొబ్బరికాయలు [1000]

విజయవాడలో	425.00
పాలకొల్లులో	410.00
అమలాపురంలో	400.00

ధాన్యం

అక్కుబిల్లు	81.13
వెంబర్లు	87.13

బియ్యం

అక్కుబిల్లు	68.50
వెంబర్లు	78.02

అపరాలు

కందులు	126.00
మినుములు	184.00
పెసలు	130.00
శనగలు	170.00
వేరుశనక్కాయి	117.39
వేరుశనగ పప్పు	181.25
వేరుశనగ నూనె	337.10

మద్రాసు మార్కెట్

(పి.పి.ఐ.)

మద్రాసు, ఆగస్టు 18—

వేరుశనగ నూనె	29.00
వేరుశనగ పిండి	40.00
వేరుశనగపప్పు	127.00
ఆముదపు నూనె	235.00

హైదరాబాద్ ధరవరలు

హైదరాబాద్, ఆగస్టు 18— శ్రీ కె. అయ్యప్పరామ్ అండ్ కో వారి వద్ద నేటి ధరవరలు ఈ విధంగా వున్నాయి. పోస్ట్ నెం. 43939)

[ధరలు 100 కి. గ్రా. లకు]

నమూనా	220.00 234.00
కందులు	133.00 136.00
ఎర్ర కందులు తిప్పనివి	125.00 120.00
పెసలు	120.00 125.00
మినుములు	185.00 200.00
శనగలు	180.00 183.00
ఉలవలు	70.00 74.00
పత్తి గింజలు	65.00 66.00
మంచినూనె	32.00 —
పెద్ద కందిపప్పు	183.00 185.00
చిన్న కందిపప్పు	174.00 75.00
మినపపప్పు	270.00 277.00
పెసరపప్పు	182.00 184.00
వేరుశనగపప్పు	210.00 215.00
ఇలాతికాయ	125.00 135.00
రవియాలు	125.00 150.00
శనగపప్పు	210.00 215.00
నల్లం	165.00 180.00
మిర్చి	210.00 250.00
చింతపండు	240.00 400.00
ఉల్లిగడ్డలు	24.00 28.00
గోధుమలు	145.00 150.00
ఎర్ర గోధుమలు	— —
మక్క గోధుమలు	— —
జొన్నలు	90.00 105.00
నువ్వులు [తెల్లవి]	230.00 240.00
ఇలాతి పలుకులు చిన్నవి	135.00 132.00
ఇలాతి పలుకులు పెద్దవి	195.00 200.00
ఆముదాలు	120.00 125.00
తైదులు	71.00 72.00

నంద్యాలలో పోలియో

30 మంది బాలలకు సోకినట్టు వార్త

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నంద్యాల, ఆగస్టు 18— పట్టణంలో పోలియో వ్యాధి ఉధృతంగా వున్నట్టు తెలుస్తున్నది. ఇంతవరకు 30 మంది పిల్లలకు సోకినట్లు మునిసిపల్ చైర్మన్ శ్రీ వై. వి. రమణారెడ్డి తెలియచేశారు.

వ్యాధి ఎనిమిది సంవత్సరాల లోపు పిల్లలకు వస్తున్నది.

వ్యాధి నిరోధానికై శ్రీ వై. వి. రమణారెడ్డి మూడు మేరకు స్థానిక రోటరీ క్లబ్బు సభ్యులు సమావేశంలో రెండువేల రూపాయలను వసూలు చేసి ఇచ్చారు. వ్యాధి నిరోధక మాత్రలను తెప్పించి పేద పిల్లలకు ఉచితంగా ఇవ్వడానికి నిర్ణయించారు.

పట్టణంలో మసూచి, కలరా వ్యాధులు కూడా వున్నట్టు మునిసిపల్ చైర్మన్ తెలుపుతూ ప్రజలు వ్యాక్సినేషన్‌లను ఇనాక్యులేషన్‌లు వేయించుకొని తగు జాగ్రత్త వహించవలెనని విజ్ఞప్తి చేశారు.

వెల్‌ఫేర్ ఆఫీసర్ల సర్వీసులు

పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలోకి బదిలీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 18— వెల్‌ఫేర్ ఆఫీసర్లు (సాంఘిక సంక్షేమం సర్వీసులను వందయాభై శాఖలుగా పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలోకి బదిలీచేశారు.

పోస్టల్ ఎడ్యుకేషనల్ అర్హతగల జిల్లా డెవలప్‌మెంటు ఆఫీసర్లకు వారి విద్యాశాఖలకి బదిలీ చేసిన తర్వాత కూడా వారికి సమీపంలోని ఇతర సిబ్బందితో సమానంగా ప్రమోషన్ పొందేట్లాగాలను కల్పించాలని ప్రభుత్వానికి కార్యనిర్వాహక సంఘం సభ్యులు శ్రీ కె. ముత్యాలరెడ్డి శ్రీ వి. వి. రావువారి విజ్ఞప్తి చేశారు.

మూడు బోట్లు మునక

12 మంది జాలరుల మృతి

కోనసీమ, ఆగస్టు 18— ఏన్ను బుటి కోరిన వద్ద సముద్రంలో 12 మంది జాలరులు మునిగిపోయారని తలపబడుతున్నది.

వైపార్ వద్ద చరిత్ర ఉత్సవంలో పాల్గొనడానికి మూడు బోట్లలో వారాపు 65 మంది జాలరులు వెళ్ళారు. తిరుగు ప్రయాణంలో మూడుబోట్లు సముద్రంలో మునిగిపోయాయి. 22 మంది సముద్రంలో పడిపోయారు. వీరిలో పదిమంది రక్షింపబడినారు.

కిండర్ గార్డెన్ స్కూలు పిల్లలకు ఉచితంగా యూ ఫారాల పంపిణీ

హైదరాబాద్, ఆగస్టు 18— మౌలాలి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కిండర్ గార్డెన్ స్కూలులో చదువుతున్న 135 మంది పిల్లలకు యూనిఫారాలను దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ డి. ఎస్. భోస్రా పంపిణీచారు.

దక్షిణ మధ్య రైల్వే మహిళా సంఘం వారు ఈ యూ ఫారాలను ఏర్పాటు చేయగా యిచ్చారు.

స్కూలు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాన్ని ప్రదర్శించారు.

మౌలాలి సేవా సదనం అధ్యక్షురాలు శ్రీ వి. పద్మావతి వందనసమర్పణ చేశారు.

బీహార్‌లోని రాంచి జిల్లాలో ఘుమ్రా, విష్ణుపూర్ బ్లాకులలో గ్రామీణ నేల, నూనె ఆకులినాధకు దాదాపు అరువదిమంది తనివి పోయారని రాంచి జిల్లా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ హిరామన్‌రాయ్ ఒక ప్రకటన చేశారు.



Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor / Maria Venkateswara Rao